ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -68 పేజీలు - 08 వెల - 06/-
శుక్రవారం 20 జూన్ 2025



# నేరస్థులను ప్రోత్సహిస్తారా

## జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు

**రౌడీలు, గూండాలకు విగ్రహాలు పెడతారా**

**యోగాను డైవర్ట్ చేయడానికి ఇంత రౌడీయిజమా**

**నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి**

**చట్టం తనపని తాను చేసుకు పోతుంది**

**మేము ఎక్కడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు**

**రౌడీయిజం చేస్తామంటే చూస్తూ ఊరుకోవాలా**

అమరావతి,**జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)** ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైసీపీ శ్రేణులు రప్పా రప్పా అంటున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని నిలదీశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. మిగతాది 2లో...

## వృథా నీటి వినియోగంపై ఎందుకీ రాద్ధాంతం




**కాళేశ్వరానికి నేనెప్పుడైనా అడ్డుపడ్డానా**

**ఎపి సిఎం చంద్రబాబు నాయుడు**

**బనకచర్ల ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**పోలవరం తప్ప మరే ప్రాజెక్టుకు అనుమతి లేదని స్పష్టీకరణ**



# ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఏఐ టూల్స్

- బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేశ్ భేటీ
- ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఏఐ టూల్స్ వినియోగంపై చర్చ
- నైపుణ్య శిక్షణ అంశాలు, గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఒప్పందం
- ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీక్ష

బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టీబీఐ) వ్యవస్థాపకుడు టోనీ బ్లెయిర్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో టోనీ బ్లెయిర్ ను మంత్రి లోకేశ్ కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. ఏపీ ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యావ్యవస్థలో ఏఐ టూల్స్ ను ఉపయోగించడానికి తమ సంస్థ అయిన టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టీబీఐ) ద్వారా సహకరించేందుకు టోనీ బ్లెయిర్ అంగీకరించారు. మిగతాది 2లో...

## అమెరికా విద్యార్థి వీసాలు మళ్లీ షురూ..




**వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాల తనిఖీ తప్పనిసరి**

**తనిఖీల కోసం ప్రొఫైళ్లను 'పబ్లిక్' మోడ్‌లో ఉంచుకోవాలని సూచన**

**దేశ భద్రత దృష్ట్యా వ్యక్తుల పూర్తి పరిశీలనకే ఈ చర్య**

**మే నెలాఖరు నుంచి నిలిచిపోయిన వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్**

అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విదేశీ విద్యార్థులకు కీలక అప్‌డేట్. గత కొంతకాలంగా తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్ ప్రక్రియను డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది.

# వైఫల్యాలు, మోసాలతో కూటమి పాలన

- ఏడాది కూటమి పాలనపై పోరాడుతున్నాం
- డైవర్షన్‌లో భాగంగానే నేతలపై కేసులతో వేధింపులు
- వెన్నుపోటు దినంతో నిరసన తెలిపాం
- కర్ఫ్యూ పరిస్థితుల మధ్య రెంటపాళ్ల పర్యటన
- ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలకు మోసం
- మ్యానిఫెస్టోపై ఇంటింటికి వెళ్లి ప్రజల ముందే నిలదీస్తాం
- మీడియా సమావేశంలో జగన్ వెల్లడి



అమరావతి,**జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)** ఏపీలో ఏడాదిగా కూటమి పాలనలో.. టీడీపీ, ఎల్లో మీడియాతో యుద్ధం చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు,పాలన వైఫల్యాలు, మోసాల మధ్య చంద్రబాబు

## ఏపీని అభివృద్ధికి చిరునామాగా మారుస్తాం

**ఏడాది సుపరిపాలనపై ప్రగతి నివేదిక**






# నా జోక్యం లేదు

**భారత్-పాక్ యుద్ధంపై మాట మార్చిన ట్రంప్**

**తానే యుద్ధాన్ని ఆపేశానంటూ తొలుత ట్రంప్ వ్యాఖ్యలు**

**పాక్ ఆర్మీ చీఫ్ తో వాషింగ్టన్‌లో ట్రంప్ ప్రత్యేక సమావేశం**

**మోదీ, మునీర్ సమయస్ఫూర్తితోనే అణు ముప్పు తప్పిందని ట్రంప్ కితాబు**

**జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
గత నెలలో భారత్, పాకిస్థాన్ మధ్య తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గంటల వ్యవధిలోనే తన వైఖరిని మార్చుకున్నారు. తొలుత తానే యుద్ధాన్ని ఆపేశానని ప్రకటించిన ఆయన, ఆ తర్వాత ఇరు దేశాలకు చెందిన ఇద్దరు తెలివైన వ్యక్తుల వల్లే అణు యుద్ధం తప్పిందని వ్యాఖ్యానించారు. అయితే, ఈ విషయంలో అమెరికా ఎలాంటి మధ్యవర్తిత్వం వహించలేదని భారత్ స్పష్టం చేసింది.

# బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దు

**బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం**

**కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్**






# తెలంగాణ రైజింగ్ భేష్

**సిఎం రేవంత్ రెడ్డికి యూకే మాజీప్రధాని టోనీ బ్లెయిర్ ప్రశంసలు**

**ఢిల్లీలోలెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నతెలంగాణ, టిబిఐజీసి ప్రతినిధులు**

హైదరాబాద్: 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ అద్భుతంగా ఉందని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. భారత్ పర్యటనలో ఉన్న టోనీ బ్లెయిర్‌తో ఢిల్లీలో సిఎం రేవంత్‌రెడ్డి గురువారం సమావేశమ య్యారు. మిగతాది 2లో...

# నేరస్థులను ప్రోత్సహిస్తారా

## జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఇరుకు వీధుల్లో మీటింగ్‌లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడతారా అని సీఎం చంద్రబాబు అడిగారు. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతారా అని ఫైర్ అయ్యారు. ఏపీలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. తాము ఎవరినీ టార్గెట్ చేయడం లేదు.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. రౌడీయిజం చేసేవారిని, చట్టాన్ని ఉల్లంఘించేవారిని వదిలేయాలా అని నిలదీశారు. ఒక్కసారి ఉన్మాదులుగా మారితే వారిని మార్చగలమా అన్నారు. భవిష్యత్‌ను తీర్చిదిద్దే నాయకుల గురించి ప్రజలు ఆలోచించాలని కోరారు సీఎం చంద్రబాబు. 'కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది. అంతా యోగా చేస్తే పబ్లిక్ అటెన్షన్ డైవర్ట్ చేయాలని ఇలాంటివి చేస్తున్నారు. ఇప్పుడు రఫ్ఫా రఫ్ఫా అంటున్నారు. గంగమ్మ జాతరలో పొట్టేలు నరికినట్లుగా నరికేస్తాం అంటున్నారు. ఒకప్పుడు చెడ్డ లక్షణాలు ఉన్న వ్యక్తిని రాజకీయాల్లో దూరం పెట్టేవారు. ఇప్పుడు వారినే వెనకేసుకుని తిరుగుతున్నారు. మేము ఎప్పుడైనా పోలీసులు వద్దంటే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లామా. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, అత్యాచారాలు చేసే వారికి విగ్రహాలు పెడుతున్నారు. ఏపీలో గంజాయి చాలా వరకు కంట్రోల్ చేశాం. గంజాయి, డ్రగ్స్ అరికట్టడానికి ఈగల్ టీం ఏర్పాటు చేశాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది. మీరు మారాలి.. లేకుంటే ప్రజలు మార్చాలి. వైసీపీ నేతలు సమాజానికే పెద్ద సమస్యగా మారిపోయారు. అన్ని నేరాల్లో వాళ్లే ఉంటున్నారు.. మళ్లీ రాజకీయం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉండే కుప్పంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. ఏడాది క్రితం



చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శా. వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. వైసీపీ నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా. రౌడీయిజం చేయాలని అందరినీ ప్రోత్సహిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఏపీ మొత్తం ఒక మంచి పని చేస్తే వైసీపీ నేతలు మాత్రం నేరాలకు పాల్పడుతున్నారు. నేరస్థుల మెంటాలిటీ అలానే ఉంటుంది. ఇష్టానుసారం వ్యవహారిస్తే చట్టం ఊరుకోదు. విచిత్రమైన మనస్తత్వం ఉన్నవాళ్లు అలా మాట్లాడుతారు. ఆయన చేసిన పనులను చూసి జనం ఆ తీర్పు ఇచ్చారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన నిమిత్తం 3 కార్లు, 100 మంది జనానికి మాత్రమే ఏపీ పోలీసులు అనుమతి ఇచ్చారు. అంతకంటే ఎక్కువమంది ఎలా వెళ్తారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు అనుమతులు ఇచ్చారా. 2029లో ఎన్నికలు ఉంటాయి.. ఇప్పుడు నీ వెంట వచ్చిన జనాన్ని చూసి మేము ఎందుకు భయపడతాం. అప్పటికీ నీ ఆటలు ఎలా సాగుతాయనేది చూస్తాం. మీ భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రాష్ట్ర నాయకుడిని ఎన్నుకునేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలి. ప్రజలు అడిగితే మేము సమాధానం చెబుతాం. కానీ మా నేతలను వైసీపీ శ్రేణులు నిలదీస్తే తాట తీస్తాను .. ఇందులో సందేహం లేదు. నీ వాహనాలు ఢీ కొట్టి ఒకరు చనిపోతే ఎందుకు పరామర్శించవు. బెట్టింగ్ ప్రాణానికి ఉన్న విలువ నీ వాహనం ఢీకొట్టి చనిపోయిన వారి ప్రాణానికి లేదా. నన్ను, వైజాగ్, తిరుపతిలో ఆపితే నేను దౌర్జన్యం చేశానా. 40 వేల మందిని పొదిలిలో ఎందుకు పోగేశావ్. నువ్వు పొగాకు వేలం కేంద్రానికి 40 వేల మందిని ఎలా తీసుకెళ్లావు. కుప్పంలో జరిగిన సంఘటనకు నేను సిగ్గు పడుతున్నాను. శాంతి భద్రతలు ప్రభుత్వానికి చాలా ముఖ్యం. చంపడం కూడా సినిమాల్లో చూపిస్తారు... వాటిని చూసి నేను బయట చంపుతానంటే ఎలా అని' సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

### వృథా నీటి వినయోగంపై ఎందుకీ రాద్ధాంతం

సముద్రంలో కలిసే వృథా నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. బనకచర్లపై తెలంగాణ వివాదం చేయడం సరికాదని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు.'మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు. కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం. ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదు. కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని సూచించారు. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు నేను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని చంద్రబాబు అన్నారు. వృథా నీటి విషయంలో గొడవ పడడం ద్వారా ప్రయోజనాలు ఉండవన్నారు.

# వైఫల్యాలు, మోసాలతో కూటమి పాలన

(మొదటి పేజీ తరువాయి)

గురువారం తాడే పల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు. చంద్రబాబు అరాచక పాలనకు వ్యతిరేకంగా జూన్4న ప్రజలు, వైఎస్సార్‌పీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేశారు. టీడీపీ నేతలు, పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు రెంటపాళ్ల వెళ్లా. కర్ఫ్యూలాంటి పరిస్థితుల మధ్య నా రెంటపాళ్ల పర్యటన జరిగింది. అయినా విజయవంతమైంది. మా పార్టీ శ్రేణుల్ని పరామర్శిస్తే తప్పా? మొన్నటి పొదిలి పర్యటనలో 40వేల మందిపై రాళ్లేసే ప్రయత్నం చేశారు. రైతులు సంయమనం పాటించారు. అయినా కేసులు పెట్టారు. రైతుల సమస్యల గురించి ఎవరూ మాట్లాడకూడదు. సంఘీభావం తెలపకూడదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎందుకు భయపడు తున్నారు. ఓ టీవీ ఛానెల్‌లో చంద్రబాబు అహంకార మాటలు వినండి. ప్రతిపక్షంను భూస్థాపితం చేస్తారట. ప్రశ్నిస్తున్న వ్యక్తిని భూస్థాపితం చేస్తారా?. ఏడాది కాలంలోనే ఎన్నడూ లేని విధంగా ప్రజల్లో చంద్రబాబు పాలనపై అసహనం పెరిగింది. ఆ అసహనాన్ని డైవర్ట్ చేస్తూ వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులపై, నేతలపై కేసులు పెడుతున్నారు. టాపిక్ డైవర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. మద్యం కేసులో అక్రమ అరెస్టులు జరుగుతున్నాయి. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. చెవిరెడ్డి అరెస్ట్ నిజంగా అశ్చర్యకరం. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వాలని గన్‌మెన్‌ను బలవంతం చేశారు. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వనందుకు గన్‌మెన్‌పై దాడి కూడా చేశారు. తనపై జరిగిన దాడిని గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతి, గవర్నర్, డీజీపీకి గన్‌మెన్ లేఖ రాశారు. మరో గన్‌మెన్‌ను ప్రలోభాలకు గురిచేసి వారికి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇప్పించుకున్నారు. చెవిరెడ్డితో పాటు ఆయన కొడుకును కేసులో ఇరికించారు. సొంత నియోజవకర్గంలో గెలవలేని వ్యక్తి. చంద్రగిరిలో ఇబ్బంది ఉండకూడదనే చెవిరెడ్డిని అరెస్ట్ చేశారు. తప్పుడు కేసులో పిన్నెల్లిని అరెస్ట్ చేశారు. మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకొచ్చాం. మళ్లీ తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. సురేష్ భార్యపైనా కేసులు పెట్టారు. వల్లభనేని వంశీపై 11 కేసులు పెట్టారు. జోగి రమేష్ కొడుకు, కాకాణిపై తప్పుడు కేసులు. కృష్ణమోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్‌రెడ్డిపైనా అక్రమ కేసులు పెట్టారు. కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి, పేర్నినాని, వైవి సుబ్బారెడ్డి,ఆయన కుమారుడిపై తప్పుడు కేసులు. దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే ఆర్కే,అంబటి రాంబాబు, విడదల రజినిపై తప్పుడు కేసులు దళిత ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పైనా అక్రమ కేసులు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిపై, ఉషశ్రీచరణ్, తోపుదుర్తి ప్రకాష్, గోరంట్ల మాధవ్‌పై కేసులు. ఇలా వైఎస్సార్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఏం పాపం చేశారు? ఏం చేశారని కొమ్మినేనిని అరెస్ట్ చేశారు?టీవీ డిబెట్‌లో అనలిస్ట్ మాటలకు కొమ్మినేనికి ఏం సంబంధం? గతంలో కేఎస్ఆర్ ఉద్యోగాన్ని చంద్రబాబు ఊడగొట్టిం చారు. కేఎస్ఆర్ అరెస్ట్ అక్రమమేనన్న సుప్రీంకోర్టు.. తనకున్న విచక్షణాధికారాల్ని ఉపయోగించి ఆయన్ను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలించింది. సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టులాంటిదని జగన్ అన్నారు. ప్రజల కోసం ఆలోచన చేసిన ప్రభుత్వం మాది. 32లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం. 22 లక్షల ఇళ్లను మంజూరు చేసి 10లక్షల ఇళ్లు పూర్తి చేశాం. చట్టం చేసి మరి నామినేటెడ్ పదవుల్లో మహిళలకు అవకాశం కల్పించాం. మహిళలపై ఎవరికి గౌరవం ఉంది?. మహిళలంటే చంద్రబాబుకు గౌరవం లేదు. వెన్నుపోటు పొడవటంలో చంద్రబాబుకు ఆయనే సాటి అంటూ విమర్శించారు. 5వేల కోట్లు కరెంట్ బిల్లుల బాదుడు,గవర్నమెంట్ స్కూళ్లు కాలేజీ కాలేజీల్ని నిర్వీర్యం చేశాడు. ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో ఫీజుల పేరిట బాదుడే బాదుడే. రేషన్ వెహికల్స్ వాహనాల్ని తీసేశాడు. రేషన్ ద్వారా ఇచ్చే పప్పు దాన్యాల్ని ఎగనామం పెట్టాడు. ఫలితంగా పప్పు దాన్యాల రేట్లు పెంచి బాదుడే బాదుడు. కొత్త ఉద్యోగాలు ఇవ్వాల్సింది పోయి.. సుమారు 3లక్షలపై చీలూకు ఉద్యోగాల్ని తొలగించారు. పంటలకు సరైన మద్దతు లేదు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఏమైనా ఒరిగిందా అంటే? అదీ లేదు. వచ్చీ రాగానే పీఆర్సీ అన్నారు. పీఆర్సీని ఆపేశారు. ఈ జులై 1వ తారీఖుతో కలిసి నాలుగు డీఏ ఇవ్వాలి. ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన 20 వేలకోట్ల వరకు ఆపేశారు. చంద్రబాబు తాను అబద్ధమాడుతూ.. తానెప్పుడూ ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టడం లేదన్నాడు. మద్యం ఆదాయం తాకట్టుపెట్టడం లేదు. కానీ 4-4-2025 నాడు విడుదల చేసిన జీవో 69 కింద ఏపీఎండీసీ కింద 436 మినరల్ ప్రాజెక్ట్‌ను తాకట్టు పెట్టారు. వాటి విలువ 191,000 కోట్లు అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోను అందరూ రెడీగా పెట్టుకోవాలి. చంద్రబాబు తన పాలన గురించి తెలుసుకునేందుకు మీ ఇంటికి ఎమ్మెల్యేలు, ఇతర నేతల్ని పంపిస్తున్నారు. నేతలు వచ్చినప్పుడు మ్యానిఫెస్టో, బాబష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో బాండును అందించారు. ఆ బాండు, ఎన్నికల మ్యానిఫెస్టో చూపిస్తూ ఎంత వరకు ఎన్నికల హామీలు నెరవేర్చారో అడగండి. అప్పుడైనా చంద్రబాబుకు ఎన్నికల హామీలు నెరవేర్చుతారో చూడాలి. ఒకవేళ మీ వద్ద 'బాబు మ్యానిఫెస్టోని గుర్తు తెచ్చుకుంటూ' అనే పేరుతో చంద్రబాబు మ్యానిఫెస్టోను డౌన్‌లోడ్ చేసుకునేలా క్యూఆర్ కోడ్‌ను వైఎస్సార్‌సీపీ అందుబాటులోకి తెస్తుంది' అని అన్నారు. ప్రభుత్వంపై ఫైట్ చేయండి. రాష్ట్ర ప్రజల తరుపున వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## ఏపీని అభివృద్ధికి చిరునామాగా మారుస్తాం ఏడాది సుపరిపాలనపై ప్రగతి నివేదిక

అమరావతి:**జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**

'రాజకీయాల్లో, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలి. అలా నిరంతరం పరితపించే నేను గత సంవత్సర కాలంలో చేపట్టిన శాఖల ద్వారా చేసిన అభివృద్ధిని, సాధించిన విజయాలను ప్రజలందరి ముందు ఉంచడం నా నైతిక బాధ్యత. అధికార బాధ్యతలు స్వీకరించి సంవత్సరం అయిన సందర్భంగా ఈరోజు మీ ముందుకు తీసుకొస్తున్నాను..' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్?కల్యాణ్? పేర్కొన్నారు.

ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ, అటవీ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రిగా పవన్?కల్యాణ్? బాధ్యతలు చేపట్టి గురువారంతో సంవత్సరం పూర్తైన సందర్భంగా సమగ్ర అభివృద్ధి నివేదిక విడుదల చేశారు. దీనితో పాటు పవన్?కల్యాణ్? ఓ లేఖను విడుదల చేశారు. 'ప్రియమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు%ూ% గత సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయానికి అండగా నిలబడి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్లు నుండి విముక్తి చేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను..' అని ఆయన పేర్కొన్నారు.2019 నుండి 2024 వరకు ఐదేళ్ల కాలంలో రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయింది, అభివృద్ధికి దూరమైంది, శాంతిభద్రతలు క్షీణించాయి, యువత భవిష్యత్తుపై నీలి మేఘాలు కమ్ముకున్నాయి, మహిళలకు రక్షణ కరువైం దని తెలిపారు. రాష్ట్ర రాజధాని నిర్మాణంలో ఒక్క ఇటుక కూడా కదలకుండా నిర్మానుష్యంగా మారిన సమయంలో రాష్ట్రాన్ని రక్షించేందుకు, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిపాలనను పునరుద్ధరించేందుకు నరేంద్ర మోదీ నేతృత్వంలో, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రజల పక్షాన ఎల్లవేళలా నిలబడి పోరాడే మన సమిష్టి సహకారంతో ఎన్?డీఏ కూటమి 164 అసెంబ్లీ సీట్లను గెలిచి 94% స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక విజయం సాధించిందన్నారు.ఇంతటి గెలుపును అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అహర్నిశలు కృషి చేస్తూ సంవత్సర కాలంలోనే గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని చేసి చూపిస్తూ, ప్రజల్లోనే కాకుండా, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశామన్నారు.

## ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఏఐ టూల్స్

(మొదటి పేజీ తరువాయి)

ఆ మేరకు విద్యారంగంలో అధునాతన సాంకేతికతను అమలుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఏపీ విద్యాశాఖ, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టీబీఐ) నడుమ 2024 డిసెంబర్ లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా టీబీఐ విజయవాడలో తమ ఎంబెడెడ్ బృందాన్ని మొహరించి రెండు ప్రధాన అంశాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తోంది. అందులో 1. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యలో సంస్కరణలు 2. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపన. ఏపీ విద్యాశాఖ, టీబీఐ నడుమ ఒప్పందం తర్వాత ఏ మేరకు పురోగతి సాధించారనే అంశంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న నైపుణ్యాభివృద్ధి ఎజెండా, స్కిల్ సెన్సస్, దేశం వెలుపల యువతకు ఉపాధి వంటి అంశాల్లో టీబీఐ సాంకేతిక మద్దతుపై ఈ సమావేశంలో చర్చించారు. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సలహా బోర్డులో చేరాల్సిందిగా టోనీ బ్లెయిర్ ను మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా ఆహ్వానించారు. నైపుణ్య శిక్షణ అంశాలు, గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరింది. ఆగస్టులో విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్ కు టీబీఐ భాగస్వామిగా ఉంటుందని టోనీ బ్లెయిర్ అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమెరికా విద్యార్థి వీసాలు మళ్లీ షురూ..

(మొదటి పేజీ తరువాయి)

అయితే, ఈసారి వీసా దరఖాస్తులతో పాటు దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలను తప్పనిసరిగా పరిశీలించనున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది.ఈ కొత్త నిబంధనపై విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ, "ఈ సోషల్ మీడియా తనిఖీ ద్వారా మా దేశంలోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని సమగ్రంగా పరిశీలించడానికి వీలు కలుగుతుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవసీ సెట్టింగ్స్‌ను 'పబ్లిక్'గా మార్చుకోవాల్సి ఉంటుంది" అని తెలిపారు.

ఈ ఏడాది మే నెలాఖరు నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లలో కొత్తగా విద్యార్థి వీసాలకు దరఖాస్తు చేసుకునేవారి ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీ ప్రక్రియలో భాగంగా సోషల్ మీడియా ఖాతాల పరిశీలనకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నందునే ఈ విరామం తీసుకున్నామని అప్పట్లో విదేశాంగ శాఖ పేర్కొంది. తాజాగా ఈ 'సోషల్ మీడియా వెట్టింగ్'ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది.

## బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దు

న్యూఢిల్లీ,**జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**

బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణ రైజింగ్ భేష్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా తెలంగాణలో రైతులు, యువత, మహిళలు వంటి విభిన్న వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి టోనీబ్లెయిర్‌తో తెలియజేశారు. మానవ అభివృద్ధి సూచికల్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సిఎం రేవంత్ వెల్లడించారు. పట్టణ, పట్టణ శివారు, గ్రామీణ ప్రాంతాల వారీగా తాము అమలు చేయబోయే సూక్ష్మ ప్రణాళికను యూకే మాజీ ప్రధానమంత్రికి సిఎం తెలియజేశారు.'తెలంగాణ రైజింగ్ 2047' ముఖ్య అంశాలను తెలియజే స్తూ, ఈ విజన్‌ను 2025, డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వ రెండో వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు వెల్లడించనున్నట్లు సిఎం తెలిపారు. సుస్థిరాభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక ఉందని టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్శిటీ వంటి ప్రాజెక్టులపై టోనీబ్లెయిర్ ఆసక్తి చూపారు. ఇరు నేతలు గంటకుపైగా సమావేశమైన అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన, అమల్లో భాగస్వామ్యానికి తెలంగాణ ప్రభుత్వం, టిబిఐజిసి ప్రతినిధులు ఉద్దేశ పత్రాన్ని (లెటర్ ఆఫ్ ఇంటెంట్)ను పరస్పరం మార్చుకున్నారు.1997 నుంచి -2007ల మధ్య పదేళ్ల పాటు యూకేకు ప్రధానమంత్రిగా, సుదీర్ఘకాలం ఇంగ్లాడ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించిన టోనీ బ్లెయిర్ రాజకీయాల నుంచి తప్పుకున్న తర్వాత ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లోని నాయకులకు విజన్, వ్యూహారచన వాటి అమలుకు సహకరించాలనే ఉద్దేశంతో టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టిబిఐజిసి)ను స్థాపించారు. ఈ సమావేశంలో నీటి పారుదల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపిలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎపి జితేందర్ రెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక, పెట్టుబడుల విభాగం సిఈఓ జయేశ్ రంజన్, పారిశ్రామిక, వాణిజ్య విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, టిబిఐజిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

### మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్

వాషింగ్టన్,:**జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**

భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు.

# పరిశోదనలకు పుట్టినిల్లు కర్నూలు ఐఐటీడీఎమ్




**కర్నూలు ప్రతినిధి జూన్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
పరిశోదనలకు పుట్టినిల్లు కర్నూలు జిల్లా ఐఐటీ డి ఎమ్ ఎలాంటి పరిశోదనలైన చాలెన్జింగ్ గా తీసుకుని 100% సక్సెస్ తో అగ్రగామిగా నిలుస్తుంది. ఇటీవలే ఐఐటీ డి ఎమ్ చేపట్టిన అండర్ వాటర్ డ్రోన్ ప్రాయోగం విజయవంతం కాగా తాజాగా సింగిల్ యూస్ ఎలక్ట్రానిక్స్ పరికరాల్లో ఉపయోగించే పి.సి.బి లను న్యాచురల్ ఫైబర్ తో బయోడిగ్రేడబుల్ పి.సి.బి పై చేసిన పరిసోదన విజయవంతమైంది..



కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్యన్ని నియంత్రించేందుకు పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో ఈవి ఎలక్ట్రిక్ వాహనాల వాడకానీ పెంచి కాలుష్యని నివారణకు చెర్యలు చేపట్టింది. వీటిలో భాగంగా ఇటీవల కాలంలో ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం అధికమవడం కూడా చాలా వరకు పెరిగిపోయింది. అయితే మనం ఎక్కువగా ఉపయోగించే సింగిల్ యూస్డ్ ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉదాహరణకు :- పిల్లలు ఆడుకునే ఎలక్ట్రికల్ కార్లు, జిపులు, ఎల్ఇడి బుల్బులు ఇలా ఇలా సింగిల్ యూస్ ఎలక్ట్రానిక్స్ వస్తువులలో వాడే వాటిలో FR1 టైపు పిసిబి లను ఉపయోగిస్తారు. ఈ FR1 టైపు పీసీబీ లను ఎక్కువగా సింతటిక్ రెజిన్ ఉపయోగించి చేయడం వల్లన అందులో ఉండే ఈగ్లాస్ ఫైబర్ పరికరాలు ఉంటాయి ఆవి ఎక్కువగా డిగ్రేడ్ కాలేవు మనం వాడే సింగిల్ యూస్ ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఒకసారి పాడైపోయాక వాటిని బయట పడేయడంతో వలన భూమి కలుషితమవుతుంది. ఈ ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే కలుషితన్ని తగ్గించేందుకు కర్నూలు జిల్లా ఐఐటీ డి ఎమ్ ప్రాజెక్ట్ అసోసియేట్ Dr. డోలా సందీప్ బయో బయోడీగ్రేడబుల్ పీసీబీ ( ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు ) ను రుపొందించారు. ఇందులో భాగంగా Dr. డోలా సందీప్ న్యూస్ -18, లొకల్-18 తో తాను రుపొందించిన బయోడీగ్రేడబుల్ పీసీబీ గురించి వాటి ఉపయోగాల గురించి క్లుప్తంగా వివరించారు. మనం నిత్యం వాడే ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో పీసీ బోర్డు కీలకం. ట్రాన్సిస్టర్లు, రెసిస్టర్లు, కెపాసిటర్లు, ఎల్ ఈడీలు, ఓల్టేజీ రెగ్యులేటర్లు, మైక్రో కంట్రో లర్లు, ట్రాన్స్ఫార్మర్లు, ఫ్యూజ్లు తదితరాలను దాని పైనే బిగిస్తారు. పవర్ ఫ్లో, సిగ్నల్ ఫ్లో మెకాని కల్ సపోర్ట్ కూడా నిక్షిప్తం చేస్తారు. బోర్డును సింథటిక్ రెజిన్, ఈగ్లాస్ ఫైబర్ల ల తో తయారుచేస్తున్నారు. అవన్నీ కాలుష్య కారకాలే. ఒకసారి వస్తువు పాడైందంటే అవి ఎలక్ట్రానిక్ వ్యర్థాలుగా మారుతున్నాయి. వాటిని శాస్త్రీయ పద్ధ తుల్లో ధ్వంసం చేయకుండా డంపింగ్ యార్డుల్లో తగలబెట్టడం వల్ల వాటి నుంచి వచ్చే పొగ విషపురితమై గాలిని కలుషితం చేస్తుంది ఫలితంగా అనారోగ్య సమస్యలు ఎక్కువవుతాయి. ఈ కాలుష్యన్ని తగ్గించడానికే న్యాచురల్ ఫైబర్ తో బయోడీగ్రేడబుల్ పీసీబీ ని రుపొందించినట్లు తెలిపారు. మార్కెట్లో దొరికే నేతిబీరకాయ పీచు, జనపనార, అరటిచెట్ల కాండాలు, పైనాపిల్ పళ్లు, అవిశ, సిసల్ చెట్ల ఆకులు ఉపయోగించి సహజసిద్ధమైన ఫైబర్లు, వేపనూనెతో పర్యావరణ హితమైన రెజినను తెచ్చి వాటి ద్వారా బయోడీగ్రేడ బుల్ పీసీబీ'లను ఆవిష్కరించమన్నారు. ఇది సాధారణ పీసీబీల లాగే గట్టిదనంతోపాటు 130లీలీ డిగ్రీల వేడిని కూడా తట్టుకుంటున్నట్లు తమ




పరిశోధనలో తెలిందన్నారు. ఈ పీసీబీ ని ఉపయోగించి మోషన్ సెన్సర్ లైట్, సాధారణ లైట్ తదితర ఉత్పత్తులను తయారుచేసి కొన్ని నెలల పాటు పరీక్షించామని ఆ పరీక్షల్లో అవి విజయవంతంగా పనిచేస్తున్నట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. మూడు సంవత్సరాలపాటు ఈ పీసీబీ లపై ఎన్నో పరిశోధనలు చేసి పర్యావరణహిత బయోడీగ్రేడబుల్ పీసీబీని రుపొందించినందుకు గాను మొత్తం మూడు పేటెంట్లు లభించినట్లుగా DR. డోలా సందీప్, ఐఐటీ డిఎమ్ అసిస్టెంట్ ప్రొఫైసర్ DR. ఈశ్వర్ మూర్తి తెలిపారు. దీనిపై మరింత అధ్యయనం చేసి ఇంకో ఆరు నెలలో కమర్షియలైజేషన్ వాడకంలోకి తీసుకొస్తామని తెలిపారు. ఇదే జరిగితే దేశంలో ఎలక్ట్రానిక్ వ్యర్థలా వల్ల కలిగే పొల్యూషన్ లో సుమారు 30% మేరా తగ్గుతుందని పలువురు పర్యావరణ ప్రకృతి ప్రేమికులు హర్షంవ్యక్తం చేస్తున్నారు..












## బియ్యం డబ్బులు ఇప్పించాలని వృద్ధురాలి డిమాండ్



**కర్నూలు ప్రతినిధి జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
బియ్యం అమ్మిస్తానని పరారైన పూజారి కృష్ణస్వామి నుంచి తనకు రావాల్సిన డబ్బును ఇప్పించాలని భాదితురాలు వెంకట లక్ష్మమ్మ ఆవేదనతో కోరారు. వెంకట లక్ష్మమ్మ కర్నూలు లోని ఏక్యాంపులో ఉన్న ప్రభుత్వ గోదాములో పని చేస్తు ఉంది. గోదాము ముందు ఉన్న పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజరిగా ఉన్న కృష్ణస్వామి వెంకట లక్ష్మమ్మ కు పరిచయం అయ్యారు. ఈక్రమంలో లక్ష్మమ్మ కూతురు లక్ష్మీదేవి పండించిన 50 క్వింటాల బియ్యం అమ్మిపెడతానని చెప్పి గత సంవత్సరం డిశంబర్ నెలలో తీసుకుని ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వలేదని ఆమె తెలిపారు. తనకు రెండు లక్షల రూపాయలు రావాలని ఈవిషయంలో పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. పూజారి కృష్ణ స్వామి అప్పటి నుంచి కనబడడం లేదన్నారు. తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని భాదితురాలు లక్ష్మమ్మ కన్నీరు పెట్టుకున్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చే పటిష్టంగా అమలు చేయాలి.**
**ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుల పైన దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి.**




**కర్నూలు జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడి అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో శ్రీ చైతన్య కళాశాల వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు పైన దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు నగరం లో ఉన్నటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థల దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్య మాఫియా ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారం అరికట్టాలని విజయవాడ పట్టణంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ పైన పోలీసులు దాడి చేయడానికి ఖండించారు విద్యార్థి నాయకుల పైన దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.. ఫీజుల దోపిడీ అరికట్టమని అడిగితే విద్యార్థి నాయకుల పైన దాడులు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు దాదాపు 90% పైగా ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులవే ఉన్నాయన్నారు. ఇంకా ప్రభుత్వ విద్యాసంస్థలు ఎక్కడ అభివృద్ధి చెందుతాయని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో ఎంత ఫీజు ఉండాలా దాని ప్రకారమే వసూలు చేసే విధంగా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చైతన్య విద్యాసంస్థలు మా ప్రభుత్వానివే నారాయణ విద్యాసంస్థలు మా ప్రభుత్వానివే ఎస్సార్ విద్యాసంస్థలు మా ప్రభుత్వానివే భాష్యం విద్యాసంస్థలు మా ప్రభుత్వానివే రాష్ట్రంలో ఏ విద్యాసంస్థలు తీసుకున్న కూడా ఎన్డీఏ ప్రభుత్వం లో ఉన్న ప్రజా ప్రతినిధులవే అన్నారు.. ప్రభుత్వ నిబంధనలకు విధంగా పుస్తకాల వ్యాపారం చేయకూడదని ఉన్నప్పటికీ కార్పొరేట్ విద్యాసంస్థలు వేల రూపాయలకు అమ్ముతున్నారని మండిపడ్డారు. విద్య మాఫియా అరికట్టాలని విద్యాదోపిడి ఆపాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకుల పైన దాడి చేసి అరెస్టు దారుణమని దాడి చేసిన ఎస్ఐ శంకర్ కానిస్టేబుల్ వీరులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శు లు ఎస్.అభి సి.అశోక్, నగర నాయకులుఅఖిల్ దేవా పవన్, నాని, సఫన్, కార్తీక్, హరి, లిఖిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సభ్యుల నియామకం

**విజయవాడ జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సభ్యు ల నియామకాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ తేదీ 2025, జూన్ 26 వరకూ పొడిగించడమైనదని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎమ్. వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5వ తేదీన జారీ చేసిన నోటిఫికేషన్ లో విద్యార్హతలను పోస్ట్ గ్రాడ్యుయేషన్ గా సూచించామని దానిని గ్రాడ్యుయేషన్ కు సడలిస్తున్నామని ఆయన తెలిపారు. బాలలకు సంబందించిన రంగాలలో (విద్య, చట్టం, బాలల సంరక్షణ, జువైనల్ జస్టిస్) మొదలైన వాటిలో 10 సంవత్సరాలు అనుభవం ఉన్న గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుండి గ్రాడ్యుయేషన్ పొందిన ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపించాలని అయన తెలిపారు. మరిన్ని వివరాలను **http:/wdcw.ap.gov.in** వెబ్ సైట్ లో లాగ్ ఇన్ అవ్వవలెనని డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ ఐటిఐ రెండవ విడత ప్రవేశములకు ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**నంద్యాల నూనెపల్లె, జూన్ 19, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో రెండవ విడత ప్రవేశములకు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ తెలిపారు. నంద్యాల పట్టణంలోని హెచ్.పి. పెట్రోల్ బంక్ ఏదురుగా, కెసి రోడ్ నూనెపల్లి వద్ద గల ప్రభుత్వ ఐటిఐలో చేరదలుచుకున్న విద్యార్థిని, విద్యార్థులు జూన్ 19వ తేది నుండి జులై 15వ తేది రాత్రి 11:55 గంటల వరకు ఐటిఐ.ఏపి. ప్రభుత్వ వెబ్సైట్లో ధరఖాస్తు చేసుకోగలరని ఆయన పేర్కొన్నారు. వెబ్సైట్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు జూస్ 19వ తేది నుండి జులై 17వ తేదీ మధ్యాహ్నం 01:00 గంట లోపు నంద్యాల ప్రభుత్వ ఐటిఐ నందు తమ సర్టిఫికేట్లు పెరిఫికేషన్ చేసుకోవాలన్నారు. సర్టిఫికెట్లను పెరిఫికేషన్ చేయించుకున్న విద్యార్థులు జులై 21వ తేది నంద్యాల ప్రభుత్వ ఐటిఐలో జరుగు కౌన్సిలింగ్కు విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. ఐ.టి.ఐ. విద్యార్హత తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల యందు అనేక ఉద్యోగ అవకాశాలు కలవు. 10వ తరగతి పాస్ ఫెయిల్ అయిన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలియజేశారు.



**కోర్సుల వివరములు**
ఒక సంవత్సరం కోర్సులు: మెకానిక్ డీజిల్ విద్యార్హత 10 తరగతి పాస్, వెల్డర్ విద్యార్హత 10వ తరగతి పాస్ / ఫెయిల్ అయిన విద్యార్థులు అర్హులు.
రెండు సంవత్సరాల కోర్సులు: డ్రాఫ్ట్ మెన్ సివిల్, ఎలక్ట్రిషియన్, పిట్టర్, రెఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ టెక్ అన్ని కోర్సులకు 10వ తరగతి పాస్ అయిన వాళ్లు విద్య అర్హులవుతారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. వివరాలకు 9866022451, 9666712370, 9581255243 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## డాక్టర్. బి.ఆర్ . అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అడ్మిషన్ల దరఖాస్తులు



**కర్నూలు ప్రతినిధి జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
ఉమ్మడి జిల్లాలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం ధరఖాస్తులు కోరబడుచున్నవి. తరగతి ఖాళీల వివరముల ను మీ దగ్గరిలో గల డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు %ఐజూ% కార్యాలయము నందు చూసుకోనగలరు. పరీక్ష నిర్వహించు తేదీ ఈ నెల 25వ తేదీ 25 జూన్ 2025 న బాలికలకు దిన్నెదేవరపాడు పాఠశాల నందు బాలురకు చిన్నటేకూర్ కళాశాల నందు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్, ఆం. ప్ర. సాం.సం. గు. వి. సంస్థ, డా. ఐ శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సంచారము కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 08518 295601

# నగరంలో మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలకు ట్యాబ్ ల పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్









**అనంతపురం కార్పొరేషన్ జూన్ 19 ( రిపబ్లిక్ న్యూస్ ):** నగరంలో గురువారం మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మెప్మా అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 720 మంది ఆర్పిలకు ట్యాబ్ లు మంజూరు కాగా, అనంతపురం నగరంలో 120 మందికి ఇవాళ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్పిలకు ట్యాబ్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో మహిళలు అడుగు బయట పెట్టాలంటేనే భయపడే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ఈరోజు వారు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది సీఎం చంద్రబాబు వలనేనన్నారు. మెప్మాలో ఆర్పీలు గతంలో అన్ని మాన్యువల్ గా తమ పని చేసేవారని ఇప్పుడు ట్యాబ్ ల ద్వారా డిజిటలైజేషన్ అవుతుందని, పని వేగవంతంగా, సులభంగా మారుతుందన్నారు. ఒక్కో ట్యాబ్ 30 వేల రూపాయల ఖరీదు చేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. ప్రతి ఇంట్లో ఒక్క ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మహిళలు కూడా ఎంటర్ ప్రెన్యూర్ గా మారాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. మరోవైపు తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంట్లో సంతోషం కనిపిస్తోందన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా..అందరికీ 15వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. అయితే మంత్రి నారా లోకేష్ పిల్లల నుంచి రెండు వేల రూపాయలు తీసుకుంటున్నారంటూ విమర్శలు చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. మంత్రి నారా లోకేష్ ఒక క్రమశిక్షణ కల్గిన కుటుంబం నుంచి వచ్చారని ఆయనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదన్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో చదివి ఎంతో క్రమ శిక్షణతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. కేవలం పాఠశాల అభివృద్ధి కోసం మాత్రమే రెండు వేల రూపాయలు తీసుకుంటున్నారని ఈ పథకం పై విమర్శలు చేస్తే మహిళలే తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి విశ్వజ్యోతి, సిటీ మిషన్ మేనేజర్ కాటమయ్య, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, నాగసుధ, కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బార్హి రకం ఖర్జూరం పంట పరిశీలన

### ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం రాప్తాడు జూన్ 19 ( రిపబ్లిక్ న్యూస్ ):** ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు సహకారమందిస్తే ఎలాంటి పంటలనైనా పండించగలరని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ బార్హి రకం ఖర్జూరం సాగు అని ఆమె తెలిపారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన నారాయణప్ప కుటుంబ సభ్యులు సాగు చేసిన బార్హి రకం ఖార్జుర మొక్కలను ఆమె పరిశీలించారు. పంట గురించి ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. పంట ఏ రకం, దిగుబడులు ఎంత వస్తాయి వంటి వాటి గురించి ఆరా తీశారు. బార్హి అనేది సౌదీ అరేబియా వారితో ఎంఓయూ చేసుకొని ఒక మొక్కను 3వేల 6వందలకు రవాణాతో కలిపి కొనుగోలు చేసినట్టు రైతు తెలిపారు. ఒక ఎకరానికి 75మొక్కలు నుంచి 100 మొక్కల వరకు నాటుతారని.. ఒక ఎకరానికి 5.40లక్షల పెట్టుబడి వస్తుందన్నారు. 3సంవత్సరాలకు కాపు కు వస్తుందని.. కాపుకు వచ్చాక ఎక్స్ పోర్ట్ ద్వారా ఒక ఎకరా పంటకు 3లక్షలకు పైగా ఆదాయం వస్తుందన్నారు. ఈసందర్భంగా రైతు నారాయణప్ప కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీత అభినందించారు. ఎడారి ప్రాంతంలో పండించే పంటలను కూడా ఇక్కడ పండించడం చాలా అభినందనీయమన్నారు. ఈ రకం ఖర్జూరం తియ్యగా, మెత్తగా ఉండటం వలన మంచి గిరాకీ ఉంటుందన్నారు. రామగిరి మండలం చెర్లోపల్లి, క్రిష్ణగిరి, పావగడ తాలూకా నాగేపల్లి దగ్గర సుమారు 4వేల ఖర్జూర మొక్కలు ఫామ్ టిస్ ఫామ్ పేరుతో సాగుచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా 33శాతం సబ్సిడీ సౌకర్యం కల్పించడానికి అంగీకరించిందని వివరించారు. రైతులు సాంప్రదాయ పంటలు కాకుండా ఇలా భిన్నంగా మంచి మార్కెట్ ఉన్న పంటలను పండించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు





**కర్నూలు ప్రతినిధి జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)** క్రీడలను ఆడడం ద్వారా మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సీనియర్ న్యాయవాది దాశెట్టి శ్రీనివాసులు ఉద్బోధించారు. తమకు నచ్చిన క్రీడల్లో ప్రవేశం పొంది పథకాలు సాధించే వారికి ఉద్యోగాలలో ప్రభుత్వం రెండు నుండి మూడు శాతానికి పెంచుతూ స్పోర్ట్స్ కోటాను ప్రకటించింది గురువారం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో జరిగిన అంతర్ పాఠశాలల షూటింగ్ బాల్ మరియు %ఝఎఝఐఅ% పోటీలను ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను వృత్తిగా నమ్ముకునే వారికి భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన తెలియజేశారు ఈనెల 23న జరిగే ఒలంపిక్ రన్ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి శ్రీనివాసులు, రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, హ్యాండ్ బాగ్ సంఘం రాష్ట్ర కోశాధికారి రుద్రా రెడ్డి, షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఈశ్వర్ నాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు లోకేష్, శేషు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్థలాల కబ్జాలపై సీరియస్ యాక్షన్ తీసుకోండి

### మున్సిపల్ అధికారుల రివ్యూలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం



**అనంతపురం కార్పొరేషన్ జూన్ 19 ( రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం నగరంలో మున్సిపల్ స్థలాల కబ్జాలపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ బాలాస్వామి, అధికారులతో నగరంలో పరిస్థితులపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. నగరంలోని రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. ఇంకా ఎక్కడెక్కడ డ్రైనేజీలు నిర్మించాలి, రోడ్లు ఎక్కడ దెబ్బతిన్నాయన్నది తెలుసుకున్నారు. వీటి నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే కొత్తగా నిర్మించాల్సిన విద్యుత్ సబ్ స్టేషన్ ల కోసం స్థలాలను సేకరించాలన్నారు. మున్సిపల్ స్థలల కబ్జాలపై ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయని వాటిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ బోర్డులు పెట్టి వీలైతే స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ మీద ఉదయం సాయంత్రం క్షేత్ర స్థాయిలో పరిశీలనలు ఉండాలన్నారు. రోడ్లపై చెత్తా చెదారం వేసే వారికి మొదటి సారి హెచ్చరికలు ఆ తర్వాత జరిమానాలు విధించాలన్నారు. ప్లాస్టిక్ పై ప్రస్తుతం జరుగుతున్న రైడ్స్ మీద ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే వీటిని ఇంకా విస్తృతం చేయాలన్నారు. అనంతను సుందర అనంతగా మార్చటానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## పిల్లల ఆశ్రమం లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 19)** నగరంలోని బుధరపేట పిల్లల ఆశ్రమంలో రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బతకన్న మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, ఓ బి సి సెల్ చైర్మన్ సాంబశివుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిండా నూరేళ్లు వర్ధిల్లాలని ఆయన దేశానికి ఎన్నో సేవలు అందించాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడానికి కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని వారు అన్నారు. రాహుల్ గాంధీకి ప్రధానమంత్రి కావడానికి పిల్లల సైతం భగవంతుని ప్రార్థించాలని వారు కోరారు. గాంధీ కుటుంబం గురించి చిన్నారులకు వివరించారు. దేశం కోసం నెహ్రూ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ సోనియాగాంధీ ల తో పాటు రాహుల్ గాంధీ ఎన్నో త్యాగాలు చేశారని కొరియాడారు. దేశం అభివృద్ధి చెందాలంటే పేదరికం నిర్మూలించబడాలంటే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రావాలని వారు కోరారు. రాహుల్ గాంధీ కాబోయే ప్రధానమంత్రి అని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ప్రమీలమ్మ, నాయకురాలు లక్ష్మీదేవి బల్లాల,ముస్లిం మైనార్టీ నాయకులు, షేక్ నదీద్, షేక్ అబ్దుల్ హాయ్,మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లాజరస్ ఐఎన్టిసి కర్నూలు నంద్యాల ప్రధాన కార్యదర్శి కిషోర్, షేక్ అబ్దుల్ హై పాల్గొన్నారు.

# సఖి కేంద్రం (వన్ స్టాప్ సెంటర్) లో చట్ట ప్రకారంగా విధులు నిర్వహించాలి

### సఖీ కేంద్రం లో ప్రతి నెల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



**అనంతపురం హెల్త్ , జూన్ 19 ( రిపబ్లిక్ న్యూస్ )** జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అములు చేస్తుందని వీటి పై మహిళలకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆవరణలో జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖీ కేంద్రం (వన్ స్టాప్ సెంటర్) ను జిల్లా మహిళ శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి,ఆర్ యం ఓ.డాక్టర్ హేమలత,అర్బన్ తహశీల్దార్ హరి లతో కలసి సఖీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అములు చేస్తుందని వీటి పై మహిళలకు పూర్తి అవగాహన కల్పించాలని పి డి ని ఆదేశించారు. వన్ స్టాప్ సెంటర్ (సఖీ కేంద్రం) లో ప్రతి నెల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,చట్ట ప్రకారంగా సఖీ కేంద్రం లో ఉన్న సిబ్బంది పనిచేయలని ఆదేశించారు. సఖీ కేంద్రంలో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, సఖీ కేంద్రానికి ఎలాంటి సమస్యలతో వచ్చే మహిళ ల కు సఖీ కేంద్రం ద్వారా ఎలాంటి సేవలు అందింస్తున్నారని, సమస్యలతో సఖీ కేంద్రానికి వచ్చిన వారి పూర్తి వివరాలు, మీరు వారికి ఎలాంటి సలహాలు అందజేస్తున్నారు,సఖీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సేవలకు సంబంధించి నమోదు చేసిన రిజిస్ట్రార్లు ను పరిశీలించారు. చెక్ లిస్ట్,ఫైల్స్ మెయింటైన్స్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. 24 / 7 గంటలు సఖీ కేంద్రం లో సేవలు అందుబాటులో ఉంటాయని,సఖీ కేంద్రానికి సమస్యలతో వచ్చే మహిళలకు కౌన్సిలింగ్,వైద్యసేవలు, న్యాయ సలహాలు,పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి,ఆపద నుండి ఆదుకోవడం,రక్షణ కల్పించడం వంటి అంశాలపై సమస్యలతో వచ్చిన మహిళలకు సేవలు అందించడం జరుగుతుందని,2006 నుండి జిల్లా లో గృహ హింస చట్టం క్రింద 1914 కేసులు నమోదు చేయడం జరిగిందని, అందులో 1290 కేసులు పరిష్కరం చేయడం జరిగిందని, 592 కేసులు కోర్టు విచారణలో ఉన్నాయని,32 కేసులు రక్షణ అధికారి విచారణలో ఉన్నాయని సఖి కేంద్ర మేనేజర్ శాంతామణి కలెక్టర్ గారికి వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఆర్ యం ఓ పద్మజ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, డి సి పి ఓ మంజునాథ్, ఎస్సై భారతి, సోషల్ కౌన్సిలర్ ఉమాదేవి, లీగల్ కౌన్సిలర్ ఏ. నర్మద,డేటా ఎంట్రీ ఆపరేటర్ గీతమ్మ, హోంగార్డులు పి ఆర్ భారతి, షకీర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# సేవ్ ఆర్డీటి పాదయాత్రకు విశేష ప్రజాదరణ

### ఫెర్రర్ విగ్రహానికి నివాళులర్పించకుండా అడ్డుకోవడం దారుణం

### కూటమి ప్రభుత్వం పై మండిపడిన వైసీపీ నేతలు

### నియోజకవర్గంలో ఇది ఒక చీకటి రోజు

### కూటమిపై ధ్వజమెత్తిన జిల్లా అధ్యక్షుడు అనంత, సమన్వయకర్త తలారి రంగయ్య



**అనంతపురం కళ్యాణదుర్గం జూన్ 19(రిపబ్లిక్ న్యూస్)** ఆర్డీటీ పరిరక్షణ కోసం సేవ్ ఆర్డీటీ పేరుతో కళ్యాణదుర్గం వైకాపా సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్ర 16 రోజులపాటు 219 కిలోమీటర్లు పైగా సాగింది. గురువారం కళ్యాణదుర్గం మండలం గూబన పల్లి నుండి ప్రారంభమైన పాదయాత్ర కళ్యాణ దుర్గం వద్ద ముగిసింది. ముగింపు పాదయాత్ర బహిరంగ సభకు పోలీసులు అనుమతి ఇవ్వకపోగా, సేవ్ ఆర్ డి టి పాదయాత్రను పోలీసులు అడుగడుగునా అడ్డగించడంతో కళ్యాణదుర్గం బళ్లారి రోడ్డుపై మాట్లాడిన వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, సమన్వయకర్త తలారి రంగయ్య కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. పోలీసులను అడ్డం పెట్టుకుని చేయడాన్ని ఖండించారు. చేతనైతే సహాయం చేయాల్సింది పోయి అడ్డగింపులు చేయడమేంటని ప్రశ్నించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తలారి రంగయ్య చేపడుతున్న పాదయాత్రకు అన్ని ప్రజాసంఘాలతో పాటు, విశేష ప్రజాదరణ లభించిందన్నారు. ఈ పాదయాత్ర ఒక చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయించే విషయంలో సీఎం చంద్రబాబు ఎందుకు ప్రధాని నరేంద్ర మోడీని అడగలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఆర్డీటి వ్యవస్థాపకుడు ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించకుండా పోలీసులు అడ్డుకోవడం చాలా దారుణమన్నారు. కళ్యాణదుర్గం నియోజవర్గ చరిత్రలో ఇదొక చీకటి రోజని తెలియజేశారు. దీంతో పాదయాత్ర మధ్యలోనే వారు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి వైసీపీ నేతలు పలువురు ప్రజలు నివాళులర్పించారు. పాదయాత్రలో ఎమ్మెల్సీ మంగమ్మ, పార్లమెంట్ ఇన్ ఛార్జ్ నరేష్ రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, మహాలక్ష్మి శ్రీనివాస్, ఉమామహేశ్వర నాయుడు, తిప్పేస్వామి, మడకశిర ఇంచార్జ్ ఈరలకప్ప , జడ్పిటిసిలు, ఎంపీపీ లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ అనుబంధ విభాగం నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ వైద్యుడు థామస్ క్లినిక్: ప్రాణాలతో చెలగాటాలు’అంటూ గురువారం 12 వ తేదీన వెలుపడిన

# రిపబ్లిక్ న్యూస్ కదనానికి స్పందించిన ప్రభుత్వ యంత్రాంగం



**శాంతిపురం 19 జూన్ (రిపబ్లిక్ న్యూస్ ):** చిత్తూర్ జిల్లా, శాంతిపురం మండలం, కనుమల దొడ్డి ఏడవ మైల్ గ్రామం నందు ప్రజలప్రాణాలతో చెలగాటమాడుతూ, ఒక వ్యక్తి నిండు ప్రాణాన్ని బలిగొన్న ఆర్ఎంపీ డాక్టర్ మీద ఐదు రోజుల ముందు మన రిపబ్లిక్ న్యూస్ లొ వచ్చిన కాదనానికి స్పందగా, చిత్తూరు డి.ఎం.హెచ్.ఓ గారికి ఫిర్యాదు చేయడమైనది, ఫిర్యాదును స్వీకరించి యంత్రాంగం ఈరోజు ఏడవ మైళ్ళ దగ్గర ఉన్న క్లినిక్ నడుపుతున్న ఆర్ఎంపీ డాక్టర్ అనే చెప్పుకుంటున్న సింగార వేలును విచారించి, ‘అతని దగ్గర ఆర్. ఎం. పి. సెంటర్ నడిపేందుకు తగిన సర్టిఫికెట్స్ లేనందువలన ఈరోజు రాళ్ళబుదుగురు పీహెచ్సీ డాక్టర్ శివ కుమారి మేడం మరియు వాళ్ళ స్టాప్ పర్యవేక్షణలో అతను నడిపే ఆర్ ఎం. పి. సెంటర్ ను సీజ్ చేయడం జరిగింది దీనితో బాధితులు ప్రభుత్వ యంత్రాంగాన్ని హర్షించడం జరిగింది.


గురువారం 12 జూన్ 2025

శాంతిపురం, కనమలదొడ్డి నకిలీ వైద్యుడు థామస్ క్లినిక్ ప్రాణాలతో చలగాటాలు

శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 11 శాంతిపురం మండలం,కనుమల దొడ్డి గ్రామంలో యుందు క్రిష్ణగిరి పలమనేరు,రహదారి పక్కన ఉన్న థామస్ క్లినిక్ చట్టాలు వ్యతిరేకంగా ఆర్.ఎం.పి క్లినిక్ లు నడుపుతున్నారు పేదవాడి ప్రాణాలతో చెలగాటమాడుతున్న పేదవాడు వైద్యం కోసం వెళ్లితే మనకు మెరుగైన వైద్యం చేయాలి లేదంటే మెరుగైన వైద్యులను సంప్రదించండి అని చెప్పాలి అలా చెప్పలేని పక్షాన మనం చికిత్స చేసుకొని ఇంటికి వెళ్లిన రెండు గంటలకి మరణ వార్త వినిపించిందని,కె ఎస్ ఎం వేలు భార్య, శివగామి తెలియజేశారు బాధితురాలు కావున ఇలాంటి ప్రాణాలు చెలగాటమాడిన ఆర్ఎంపీ వైద్యులు థామస్ మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు కుప్పం నియోజకవర్గంలో ఉన్న ఇటువంటి ఆర్ఎంపి క్లినిక్లను,వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాల ఒక గ్రామానికి ఐదు క్లినిక్లు కొత్తగా పుట్టు గొడుగు లాగా పుట్టుకొస్తున్నాయి మరియు ఆరోగ్య వైద్య శాఖ సంబంధించిన అధికారులు ఈ క్లినిక్ల పైన దాడులు నిర్వించాలి ఇలాంటి వారి మీద ఉన్నతాధికారులు స్పందించి బాధ్యతలకు న్యాయం చేయాలని చేతులెత్తి నమస్కరించుకుంటున్నా ..బాధితురాలు..శివగామి

# డీసీఎంఎస్ ను మరింత బలోపేతం చేయాలి

## - సామినేని ఉదయభాను.

## డీసీఎంఎస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన బండి రామకృష్ణ.






**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)** మచిలీపట్నం, చిట్టి పాలెం, సత్య కన్వెన్షన్ నందు బుధవారం రాత్రి **డీసీఎంఎస్** ( కృష్ణా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ) చైర్మన్ గా బండి రామకృష్ణ పదవి బాధ్యత స్వీకరణ మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయ రంగానికి, రైతులకు తోడ్పాటు అందించేందుకు మరింత కృషి చెయ్యాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఎమ్మెల్యేలు మండలి బుద్ధా




ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, ఆర్ టీ సీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాపారావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శులు అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధులు రాయపాటి అరుణ, అక్కల గాంధీ, గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికపాటి శివశంకర్, గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ చలమలశెట్టి రమేష్, టీడీపీ సీనియర్ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య, కూటమి నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## సిమెంట్ రోడ్లు పూర్తిగా వేయకపోవడంతో

# ఇబ్బందులు పడుతున్న ప్రజలు పిల్లలు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ లోని మయూరి G3 థియేటర్ సెంటర్ చివరన గల సిద్ధార్థ హై స్కూల్ నందు పూర్తిగా సిమెంట్ రోడ్డు లు వెయ్యండి. లేక అక్కడే మధ్యలో వదిలేశారు ఆ చుట్టుపక్కల రెండు మూడు సందుల్లో కూడా సిమెంట్ రోడ్డు వేయలేదు దీనివల్ల అక్కడ నివసించే ప్రజలు పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు వర్షాలు వచ్చినప్పుడు బాగా ఇబ్బందిగా ఉంటుంది కావున ఈ విషయాన్ని అధికారులు గ్రహించి దగ్గరుండి చూసి పరిశీలించి త్వరగా రోడ్లు వేసి సరి చేయగలరని అక్కడ ప్రజలు కోరుకుంటున్నారు.



## 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకలు





**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 19, (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక శాఖ కాకినాడ జిల్లా 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నేడు కాకినాడ రూరల్ ఎంపీడీఓ మరియు ఆయుష్ విభాగం వారి ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ సూర్యారావు పేట ఎన్టీఆర్ బీచ్ లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న కాకినాడ రూరల్ MLA పంతం నానాజీ , కాకినాడ ఎంపీ తంగెల్లా ఉదయ్ శ్రీనివాస్ . ఈ కార్యక్రమం లో వివిధ విభాగల అధికారులు,కూటమి నాయకులు, మెప్మా సిబ్బంది, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమికోన్నత పాఠశాలలు గానే కొనసాగించాలని వినతి పత్రం.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలంలోని తక్కెళ్ళపాడు, అగ్రహారం, అన్నవరం, ధర్మవరప్పాడు తండా, వేదాద్రి, రావిరాల గ్రామాలలో గత 30 సంవత్సరాలుగా ఈ గ్రామాలలో ప్రాథమికోన్నత పాఠశాలలుగా ఉన్న పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలుగా ప్రతిపాదించడం వలన స్థానిక విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు గాను ఈ రోజు వివిధ గ్రామాల నుండి విద్యార్థుల తల్లిదండ్రులు జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో వారిని కలిసి ప్రాథమికోన్నత పాఠశాలలు గానే కొనసాగించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఎడ్యుకేషన్ కమిషనర్ (రాష్ట్ర అధికారులు) దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు గింజుపల్లి రమేష్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, ధర్మవరపుపాడు తండా గ్రామ సర్పంచ్ గుగులోతు మనీ హుస్సేన్ మరియు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన బండి రామకృష్ణ

### బండి రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన నందిగామ జనసేన నాయకులు






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
మచిలీపట్నం, చిట్టి పాలెం, సత్య కన్వెన్షన్ నందు బుధవారం రాత్రి మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్**డీసీఎంఎస్** చైర్మన్ గా ప్రమాణ స్వీకార మహోత్సవానికి నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి ఆదేశాల మేరకు నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొట్టె.బద్రి, నరసింహారావు పాలెం గ్రామ అధ్యక్షులు బోయిన శ్రీనివాస్, చింతలపాడు గ్రామ అధ్యక్షులు తోట మణికంఠ పాల్గొన్నారు.

## ఏపీ లాసెట్ ఎంట్రన్స్ లో 739వ ర్యాంక్ సాధించిన ఎమ్ ఎల్ ఏ సౌమ్య...

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
దివంగత నేత మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు తంగిరాల ప్రభాకరరావు ఆశయాల సాధనకై ఆయన అడుగుజాడల్లో భాగంగా ఇటీవల జరిగిన లాసెట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ వ్రాసి 120 మార్కులకు గాను 95 మార్కులను సాధించి 739 ర్యాంకును సంపాదించిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ సందర్భంగా సౌమ్యకు పార్టీ కార్యకర్తలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పలువురు రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.


AP LAWCET & AP PGLCET - 2025 :: RANK CARD
(Conducted by Sri Padmavati Mahila Visvavidyalayam, Tirupati on behalf of APSCHE)

Registration No : 25100259215
Candidate's Name : SOWMYA TANGIRALA
Father's Name : PRABHAKARA RAO
Address : 22/23, KAKANI NAGAR, NANDIGAMA, NANDIGAMA, NANDIGAMA, NTR, ANDHRA PRADESH - 521185
Hall Ticket Number: 3570010402
Local Area: AU
Category: SC
Gender: FEMALE
Date of Birth: 12/04/1981

| Stream Name | LAWCET 3 YEARS (ENTRANCE TEST FOR ADMISSION INTO THREE YEAR BL/LLB COURSE) | | | | |
|---|---|---|---|---|---|
| Marks Obtained | 95 | Rank in Words | Seven * Three * Nine | Rank in Figure | 739 |

CONVENER

## నూతన వస్త్ర బహుకరణ వేడుకలో

## ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణ కమ్మ కళ్యాణ మండపం నందు గురువారం నాడు గద్దె రమేష్ కుమార్తె నూతన వస్త్ర బహుకరణ వేడుకకు స్థానిక నేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు చిరంజీవి లాస్య ను కుటుంబ సభ్యులతో కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



## డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. రేపటి నుంచి ఆయా పాఠశాలల్లో ఈ ధరఖాస్తులు స్వీకరిస్తారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ నెల 25వ తేదీ (25 జూన్ 2025 ) పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఎస్సి, ఎస్టీ, బీసీ వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలియజేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీల వివరాలు
6 వ తరగతి - 3,095
7 వ తరగతి - 1255
8 వ తరగతి - 882
9 వ తరగతి - 875

# మన జీవిత పుస్తకంలోని ప్రతి పేజీలో యోగా ఉండాలి

**- ప్రతి ఒక్కరూ కామన్ యోగా ప్రోటోకాల్‌ను జీవితంలో భాగం చేసుకోవాలి**
**- సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్రాకు తొలి అడుగు యోగాంధ్ర**
**- విజయవంతంగా 30వ రోజు యోగాంధ్ర: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**






**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
మన జీవిత పుస్తకంలోని ప్రతి పేజీలో యోగా ఉండాలని. ప్రతి ఒక్కరూ కామన్ యోగా ప్రోటోకాల్ యోగాను జీవన విధానంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.
గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని వార్డు సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు, యోగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్రాకు తొలి అడుగు యోగాంధ్ర అని. 30 రోజులుగా జిల్లాలో గ్రామగ్రామాన, పట్టణాల్లో యోగా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతన్నాయన్నారు. శరీరంలోని అన్ని వ్యవస్థలకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చే శక్తి యోగాసనాలకు ఉందని, ఒత్తిడిని మన జీవితంలోకి అడుగుపెట్టనివ్వకుండా యోగాసనాలు రక్షణ కవచాల్లాగా పని చేస్తాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ప్రతిరోజూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.
కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా.డి.చంద్రశేఖర్, ఎన్‌సీసీ జిల్లా సమన్వయకర్త డా.కె.రమేష్, ఫిజికల్ డైరెక్టర్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపులైను లీకేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణానికి నీటి సరఫరా అవుతున్న ప్రధాన పైపు లైన్ లో బంగారు కొట్ల సెంటర్లో లీకేజీ ఏర్పడి నిన్నటి నుంచి నీటి సరఫరా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ సమస్యను వెంటనే గుర్తించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సంబంధిత ప్రాంతాన్ని నాయకులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలగకూడదనే దృష్టితో తక్షణమే రిపేర్లు చేపట్టాలని అధికారులకు ఇప్పటికే ఆదేశించామని అన్నారు. సమస్య తక్షణమే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినందున ప్రజలకు ఇబ్బంది కలిగినందుకు త్వరితగతిన పైప్ లైన్ మరమ్మతులు పూర్తి చేసి నేటినుంచి నీటి సరఫరా ప్రారంభమవుతుంది. అని తెలిపారు. అధికారులు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, మైనేని రాధాకృష్ణ, సంగెపు బుజ్జిబాబు, మల్లెల కొండయ్య, గెల్లా వైకుంతేశ్వర రావు మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నారయణ ఖేడ్ లేబర్ ఆఫీసర్ ను

# నిలదీసిన బాధితులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**
నారయణ ఖేడ్ సహాయ కార్మిక శాఖ అధికారి డబ్బు లేనిదే ఫైల్ ముందుకు కదల్చడం లేదని, డబ్బు తీసుకున్నా పనులు చేయకుండా నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నాడని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం సహాయ కార్మిక శాఖ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి అధికారిని నిలదీశారు. నారయణ ఖేడ్ కు చెందిన పలువురు అధికారిని నిలదీశారు. లేబర్ కార్డులు ఇవ్వకపోవడంతో నష్టపోతున్నామన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో "ప్రపంచ సికిల్ సెల్ అనీమియా దినోత్సవం"

**కాకినాడ ప్రతినిధి జూన్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక భానుగుడి వద్ద ఉన్న సన్ రైజ్ ఆసుపత్రిలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ సికిల్ సెల్ అనీమియా దినోత్సవం సందర్భంగా డా బొండ సూర్య రావు,డా అడ్డాల సత్యనారాయణ చే అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"సికిల్ సెల్ అనీమియా అనేది వారసత్వంగా వచ్చే రక్త రుగ్మత అని, ఇందులో ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయని, సాధారణ ఎర్ర రక్త కణాలు గుండ్రంగా మరియు మృదువుగా ఉంటాయని, అయితే సికిల్ సెల్ అనీమియాలో, ఎర్ర రక్త కణాలు గట్టిగా, గరుకుగా మరియు కొడవలి ఆకారంలో ఉండటం కారణంగా, ఇవి రక్తనాళాల ద్వారా సరిగ్గా ప్రవహించలేవని, దీని వలన నొప్పి మరియు ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు.

**ఈ వ్యాధి లక్షణాలు:**
అలసట మరియు బలహీనత.
నొప్పి, ముఖ్యంగా చేతులు, కాళ్ళు మరియు వెన్ను నొప్పి.



పొత్తి కడుపు నొప్పి.
శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది.
చిన్న పిల్లలలో, చేతులు మరియు కాళ్ళలో వాపు.
జ్వరం మరియు ఇన్ఫెక్షన్లు.
పెరిగిన గుండె రేటు మరియు
చర్మం రంగులో మార్పులు అని అన్నారు.

డా బొండ సూర్యారావు మాట్లాడుతూ"సికిల్ సెల్ అనీమియా అనేది హిమోగ్లోబిన్ అనే ప్రోటీన్‌లో లోపం వలన వస్తుందని, దీనికి చికిత్స,సికిల్ సెల్ అనీమియాను నయం చేయడానికి ప్రస్తుతం వైద్యం లేదని, కానీ లక్షణాలను నిర్వహించడానికి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చికిత్సలో నొప్పిని తగ్గించడానికి మందులు, ఇన్ఫెక్షన్లను నివారించడానికి యాంటీబయాటిక్స్, మరియు రక్త మార్పిడి వంటివి చేయాలని కొంతమంది రోగులకు ఎముక మజ్జ మార్పిడి కూడా అవసరం కావచ్చని తెలిపారు. సికిల్ సెల్ అనీమియా ఉన్నవారు తగినంత ద్రవాలు తీసుకోవాలి, ఆరోగ్యకరమైన ఆహారాలకు దూరంగా ఉండాలి మరియు ఒత్తిడిని తగ్గించుకోవాలనిసమతుల్య ఆహారం తీసుకోవాలి మరియు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, వ్యాధి గురించి మరింత తెలుసుకోవడానికి మరియు సరైన చికిత్స పొందడానికి వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి డా సిరాజ్ ఆసుపత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# కుప్పం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు



**కుప్పం( రిపబ్లిక్ న్యూస్) జూన్ 19**
రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు కుప్పం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది కుప్పం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల గోపి మాట్లాడుతూ వేడుకలు ఘనంగా జరిపించుకోవడం మన అదృష్టం అని భావిస్తున్నాను కాని మన రాహుల్ గాంధీ భావితరాల కాబోయే ప్రధాని కొనియాడారు ఈ కార్యక్రమానికి నాలుగు మండల అధ్యక్షులు పాల్గొనడం జరిగినది– ఈ కార్యక్రమానికి ఎన్ నిజాం కుప్పం మున్సిపాలిటీ పి మునస్వామి కుప్పం మండల అధ్యక్షులు నంజప్ప గారు శాంతిపురం మండలం సుబ్రమణి రామకుప్పం మండలం కృష్ణప్ప గుడిపల్లి మండలం మైనార్టీ లీడర్ ఇర్ఫాన్ ఓబీసీ సెల్ ఎస్సీ సెల్ యూత్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు

## జనహితమే తన హితముగా కార్యకర్తకు అండగా నిలచిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన పోపురి నవీన్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలవ్వగా విషయం తెలుసుకున్న ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తన సిఫార్సు లేఖతో సీఎం సహాయనిధి ఎల్ఓసికి మంజూరుకు బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సచివాలయానికి పంపించి మూడు లక్షల రూపాయలు మంజూరు చేయించి మంజూరు పత్రాన్ని నవీన్ కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం నాడు తెదేపా నేతలతో కలిసి కార్యాలయంలో అందజేశారు అనంతరం మాట్లాడుతూ పేద ప్రజలకు అపన్న హస్తంగా సీఎం సహాయనిధి ఉందని ప్రతి ఒక్క పేదవానికి కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందని తెలియజేస్తూ, విజయవాడ హెల్ప్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న నవీన్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ కి ఫోన్ చేసి అడిగి తెలుసుకున్న తంగిరాల సౌమ్య అతనికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల కు సూచనలు చేశారు. నవీన్ కుటుంబ సభ్యులు ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

## సిఎం.ఆర్.ఎఫ్, చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**
మనూర్ మండల కేంద్రానికి చెందిన రోత గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 14,000 రూపాయల చెక్కును మరియు నాగల్ గిద్ద మండలం శ్యామతండాకు చెందిన జాదవ్ అంజి బాయి గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 8000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నాగేందర్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, విట్టల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్లు వెంకటేశం, సల్మాన్, రాజు, మాజీ ఆత్మ డైరెక్టర్ వెంకట్, నాయకులు కిషన్,రాందాస్, తదితరులు ఉన్నారు.

## మూడు పంటల రైతుబంధు డబ్బులు మొత్తం వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి

### నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

### రైతులను నిలుదోపిడి చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**
ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుండి రైతులకు 2024 సంబంధించిన రబీ మరియు ఖరీఫ్ పంటల రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో వేయకుండా ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని చెప్పి ఈ పంటకు సంబంధించిన రైతుబంధు డబ్బులను రైతుల అకౌంట్లో జమ చేస్తున్నారని అంతేకాకుండా మిగిలిన రెండు పంటల డబ్బులను కూడా రైతుల అకౌంట్లో వెంటనే జమ చేయాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి గారికి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నాగేందర్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, విట్టల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్లు వెంకటేశం, సల్మాన్, రాజు నాయకులు వెంకట్,కిషన్,రాందాస్, తదితరులు ఉన్నారు.

# పాములపాడులో ఘనంగా కాబోయే భావిభారత ప్రధాని కాంగ్రెస్ పార్టీ మహానేత రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు.







**పాములపాడు జూన్ 19 రిపబ్లిక్ న్యూస్:-**
నంద్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఉస్మాన్, నందికొట్కూరు నియోజకవర్గ ఇన్చార్జి ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పాములపాడు మండల అధ్యక్షుడు సయ్యద్.షేక్షావలి ఆధ్వర్యంలో నందికొట్కూరు నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.షాజహాన్ బేగం, జూపాడుబంగ్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సుబ్బమ్మ, బీసీ సంఘం అధ్యక్షుడు జి.సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల నూతన ఉపాధ్యక్షుడు షేక్. మొహమ్మద్ రఫీ లతో కలిసి, భావి భారత ప్రధాని, లోక్సభ ప్రతిపక్ష నేత %ဝ% కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ 55వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మహానేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా భారీ కేక్ ను, కట్ చేసి, నాయకులు, ఒకరికి ఒకరు తినిపించుకొని సంతోషంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాములపాడు మండల అధ్యక్షుడు సయ్యద్. షేక్షావలీ, మహిళ కాంగ్రెస్ నందికొట్కూరు నియోజకవర్గం అధ్యక్షురాలు టి.షాజహాన్ బేగం లు మాట్లాడుతూ భారతదేశ జన నాయకుడు రాజ్యాంగ పరిరక్షకుడు, భారతీయులందరూ కుల, మతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని కోరుకునే మహానేత కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు %ဝ% ఎంపీ– రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు



హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ప్రజాసేవలో మరెన్నో విజయాలను సాధించాలని మనసారా ఆ దేవున్ని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మైబూకర్, అక్రఫ్ అలీ, ప్రసాద్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ పాములపాడు మండల ఉపాధ్యక్షుడిగా షేక్. మొహమ్మద్ రఫీ

**పాములపాడు జూన్ 19 రిపబ్లిక్ న్యూస్:-**
రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్.షర్మిల రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్ ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పాములపాడు మండల ఉపాధ్యక్షుడిగా షేక్. మహమ్మద్ రఫీ ని ఎంపిక చేయడం జరిగిందని మండల అధ్యక్షుడు సయ్యద్. షేక్షావలి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు టి.షాజహాన్ బేగం లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాములపాడు మండల నూతన ఉపాధ్యక్షుడు షేక్.మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా అన్ని వర్గాలకు సమ న్యాయం చేకూర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 సంవత్సరాలు అభివృద్ధి పథంలో నడిపిస్తే, ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటుందన్నారు. బిజెపి కులాలుగా మతాలుగా విడగొట్టి హింస రాజకీయాలు చేస్తుంటే మన ప్రియతమ నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా అన్ని వర్గాలను ఏకం చేస్తున్నారన్నారు. మనదేశంలో ఎవరికి



ఎక్కడ అన్యాయం జరిగినా కూడా మీకు మేమున్నామని భరోసా కల్పించి, బాధితులకు న్యాయం జరగడం కోసం పార్లమెంట్లో, మీడియాలో గళం ఎత్తే నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు మాత్రమే అని అన్నారు. దివంగత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గరీబీ హటావో నినాదంతో పేదల అభివృద్ధికి ఎనలేని సేవ చేశారన్నారు. ప్రజల కోసం ప్రాణాలను విడిచిన గొప్ప కుటుంబం వారిదని కొనియాడారు. కనుక దేశ ప్రజలందరూ ఏకమై మొదటతో పార్టీలను, మత రాజకీయం చేసే పార్టీలను తమ ఓటు హక్కు ద్వారా పారదోలి, అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన జీవిత ధ్యేయమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సంగారెడ్డిజిల్లా కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**



ఇరాన్ పై ఇజ్రాయిల్ దాడికి నిరసనగా సంగారెడ్డిలో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. సుందరయ్య భవన్ నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం, మాణిక్యం, నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో ఐటీఐలో ప్రవేశాలు అవకాశాన్ని మిస్ చేసుకోకండి ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**



రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐ/ఎటీసీ, ప్రైవేట్ ఐటీఐలోని వివిధ ట్రేడ్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈనెల 21వ తేదీ వరకు అప్లికేషన్ చేసుకునే అవకాశం ఉందని పటాన్చెరు ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. 8/10వ తరగతి పాస్, ఆపై విద్యార్హత ఉన్నవారు అర్హులు. పూర్తి వివరాలు, అప్లికేషన్ కోసం https://iti.telangana.gov.in వెబ్సైట్ను సంప్రదించాలని పేర్కొన్నారు.



# డబుల్ వస్తాయని నమ్మించి రూ.2.26 లక్షలు కొట్టేశాడు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లాశివంపేట మండలం ఎదులాపూర్కు చెందిన చంద్రశేఖర్ రెడ్డి సైబర్ వలలో పడి రూ.2.26 లక్షలు పోగొట్టుకున్నట్లు %ా×% మధుకర్ రెడ్డి తెలిపారు. టెలిగ్రాంలో వచ్చిన లింకులో రూ.500 పెడితే రెట్టింపు వస్తాయని సదరు వ్యక్తి నమ్మించాడు. దీంతో చంద్రశేఖర్ తొలుత కొంత డబ్బు పెట్టగా వచ్చాయి. అనంతరం విడతల వారిగా మొత్తం రూ.2.26 లక్షలు పెడితే తిరిగి రాలేదు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు.

# విద్యార్థులకు నోట్ బుక్ లు , పెన్సిల్ ల పంపిణీ





**జగిత్యాల జిల్లా ప్రతినిధి ప్రతినిధి, జూన్ 19( రిపబ్లిక్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పడకల్ గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఎస్జిటిగా విధులు నిర్వర్తిస్తున్న మామిడి సంతోష్ తన తల్లి స్వర్గీయ మామిడి ఓదెమ్మ జ్ఞాపకార్థం పాఠశాల లోని విద్యార్థులందరికీ అవసరమైన రాత పుస్తకాలు (నోట్ బుక్)లు, పెన్సిల్ లు , స్కేల్ లు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సామంతుల రవికుమార్ , ఉపాధ్యాయులు సంతోష్ , సిఆర్పీ డి. రాజా రాణి , విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అణగారిన, బడుగు బలహీన వర్గాల

# అభివృద్ధి రాహుల్ గాంధీ తోనే సాధ్యం

**- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 19( రిపబ్లిక్ న్యూస్)** దేశంలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అంది, అభివృద్ధి పథంలో నడవాలంటే పేద ప్రజల ఆశాజ్యోతి, దేశ భవిష్యత్ నాయకులు, లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ తోనే సాధ్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ యేనని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి చేపట్టే అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పని చేస్తున్నారన్నారు.
ఎస్సారెస్పి ప్రాజెక్ట్ పునాది వేసింది రాహుల్ గాంధీ తాత జవహర్ లాల్ నెహ్రూనే నని కొనియాడారు. దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజల పక్షాన రాహుల్ గాంధీ ఎల్లప్పుడు నిలబడి వున్నాడని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించుకోండి

**యాలాల తహసీల్దార్ వెంకటస్వామి**

**యాలాల జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**




రైతుల భూ సమస్యల కోసం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను పరిష్కరించకపోవచ్చు అని యాలాల తహసీల్దార్ వెంకటస్వామి అన్నారు. గురువారం యాలాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో యాలాల తహసీల్దార్ వెంకటస్వామి హాజరై రైతుల భూ సమస్యల ఫిర్యాదులను స్వీకరించారు ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తెలిపారు మండలంలో ఈనెల 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు రైతులు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా ఈ సదస్సుల వల్ల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు కావున భూ సమస్య ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని పరిష్కరించుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వేణు, శేఖర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు

# నడిపితే కఠిన చర్యలు తప్పవు

**- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**

**- జిల్లాలో నెంబర్ ప్లేట్ లు సరిగా లేని 306 వాహనాలను సీజ్**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 19( రిపబ్లిక్ న్యూస్ )**






నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలు రోడ్డుపై నడిపితే చట్టరీత్యా కఠినమైన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు. వాహనాల కొనుగోలు అనంతరం ఆ వాహనానికి వచ్చే నెంబర్ ప్రమాధాల సమయాల్లో, వాహన దొంగతనాలు అరికట్టడంలో ఎంతగానో దోహదపడుతుందని, ఇలాంటి వాహనాల నెంబర్ ప్లేట్లలో నెంబర్లు తొలగించినా, కనిపించకుండా చేసినా కేసులు నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. గురువారం జిల్లా లో ని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 4 గంటల నుండి సాయంత్రం 6 గంటల దాకా రిజిస్ట్రేషన్ నంబర్ లేని, నంబర్ ప్లేట్ దాచి, కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను గుర్తించేందుకు పోలీస్ అధికారులు , సిబ్బంది వివిధ టీంలు గా ఏర్పడి ఏక కాలంలో ముమ్మర తనిఖీ లు చేశామని, ఈ తనిఖీల్లో సరైన నెంబర్ ప్లేట్స్ లేని 306 వాహనాలను సీజ్ చేసామని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం,కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ-చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్షరాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయని, కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారన్నారని, ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీసులకు సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబందనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా, నిబందనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడి పై ఛీటింగ్ కేసులను నమోదు చేస్తామని ఎస్పి వాహనదారులకు సూచించారు.

# రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**





నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ పట్టణం లోని ఎమ్మెల్యే గారి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు పార్లమెంట్ సభ్యులు భవిష్యత్తు బావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే గారి స్వగృహంలో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .అనంతరం మాట్లాడుతూ దేశం కోసం బడుగు బలహీన వర్గాల కోసం కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్నారు అని గతం లో దేశం కోసం వారి కుటుంబ సభ్యులు అయిన ఇందిర గాంధీ మరియు వారి తండ్రి దేశం కోసం చివరికి వారి ప్రాణాలను కూడా పోగొట్టుకున్నారని అలాగే గతం లో వారి తల్లి గారు అయిన సోనియా గాంధీ గారు దేశ ప్రధానిగా అయ్యే అవకాశం ఉన్న కానీ ఆ అవకాశాన్ని మన్మోహన్ సింగ్ గారికి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. .

# భూ భారతి అవగాహన సదస్సు (భూమి హక్కుల రికార్డు 2025)

## మరియు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రవీణ్య ,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**





నారాయణఖేడ్ నియోజకవర్గంనిజాంపేట్ మండల పరిధిలోని రాంరెడ్డిపేట్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మంది రైతులు,ప్రజలు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో ఈ సందర్భంగా భూభారతి అవగాహన చట్టం సదస్సు మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రవీణ్య గారు,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూభూ భారతి చట్టం ప్రజలకు మరియు రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని, ఎన్నో ఏండ్ల భూ సమస్యల పరిష్కారానికి ఈ భూ భారతి ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు

గత పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన దరిద్రం ధరణీ పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షల మంది ప్రజలు మరియు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ ను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదు ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు రాష్టం లో ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు .ఈ కార్యక్రమంలో వారితోపాటు రెవెన్యూ అధికారులు,గ్రామ రైతులు,ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# అంతర్జాతీయ యోగా దినోత్సవం లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

**తాండూరు 19 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**






ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో పలుపంచుకోవాలని బిజెపి నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పేర్కొన్నారు. గురువారం బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం మరియు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మరియు పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం ఈనెల 21వ తేదీన యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ అంతర్జాతీయ దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగ ఆసనాలు వేస్తూ, ఆరోగ్యగంగా ఉండాలని అన్నారు. పిల్లలు పెద్దలు, మహిళలు, వ్యాపారులు ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం పలు పంచుకోవాలని అన్నారు. అదేవిధంగా తాండూరు ఆర్య వైశాఖ కళ్యాణ మండపంలో మరియు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల మైదానంలో యోగ దినోత్సవాలు జరుగుతున్నాయని ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# దివ్యాంగులకు చేయూత

**సర్వ శిక్ష అభియాన్ ద్వారా ట్రై సైకిలు,ఈ యారింగ్ పరికరాలు అందజేత**

**వికారాబాద్ జిల్లా జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**



అంగవైకల్యం అనేది చదువుకు అడ్డు రారాదు అనే ఉద్దేశంతో అందరి విద్యార్థులకు సమానంగా అంగవైకల్యం కలిగిన విద్యార్థులు కూడా చదువుకోవాలని విధులు నిర్వహిస్తున్న సర్వ శిక్ష అభియాన్ ప్రతినిధుల చేయూత మరువ లేనిదని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం దుద్యాల మండల కేంద్రంలో గల జిల్లా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి, పదవ తరగతి దివ్యాంగుల విద్యార్థులకు సర్వ శిక్ష అభియాన్ ద్వారా ట్రై సైకిల్, ఇయరింగ్, అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కే రవీందర్ గౌడ్, మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న రాధిక, మరియు చరణ్ అనే విద్యార్థులు అంగవైకల్యంతో బాధపడుతున్నారు. ఇది గమనించిన నేను స్థానిక ఎంఈఓ విజయ రామారావు సహకారంతో సర్వ శిక్ష అభియాన్ ప్రతినిధుల దృష్టికి తీసుకుపోవడంతో వారు ఐ ఈ ఆర్పీ అని స్వచ్ఛంద సంస్థ శ్రీనివాస్ ద్వారా విద్యార్థి విద్యార్థులకు ట్రై సైకిలు ఈ యారింగ్ పరికరాలను అందజేశారు. చదువుకు అంగవైకల్యం అడ్డు రారాదు అనే ఉద్దేశంతో ఈ విద్యార్థులకు చేయూత అందించడం సంతోషం కలగజేసిందని అన్నారు విద్యార్థులు కూడా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సర్వ శిక్ష అభియాన్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# గుడుంబా అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,**
**జూన్ 19( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామానికి చెందిన ధారంగుల మల్లేష్ అక్రమంగా గుడుంబా అమ్ముతుండగా గురువారం వెల్గటూర్ పోలీస్ లు అతన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని, అతని దగ్గర నుంచి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఎవరైనా గుడుంబా అమ్మడం గాని, రవాణా చేయడం గాని మరియు తయారు చేయడం గానీ చేసినట్లయితే వారి పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోనబడునని వెల్గటూర్ పోలీస్ లు పేర్కొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల కేంద్రాల్లో జిల్లాలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రావీణ్య హెచ్చరించారు. నిజాంపేటలోని ఫర్టిలైజర్ దుకాణాలను గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలోని బిల్ బుక్కులు, రసీదులు, పత్తి విత్తనాల లేబుల్స్ పరిశీలించారు. రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మునిపల్లి మండలము లో ప్రైవేట్ పాఠశాల అక్రమ ఫీజులను వీలైనంత వరకు అరికట్టాలి

**ఎమ్మార్పీఎస్ కన్వీనర్ జంగం విజయ ప్రసాద్ మాదిగ**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలం లో ప్రైవేట్ పాఠశాలలు చేసే అక్రమ ఫీజులకు పిల్లల చదువులకు హద్దులు లేకుండా పోతుందని,. రోజు రోజుకి ఒక నర్సరీ, యూకేజీ, ఎల్కేజీ, యూకేజీ పిల్లలకి ఒక సంవత్సరానికి రూ. 30,000 నుంచి రూ. 40,000 ఫీజులు వసూలు చేయడం ఎంత వరకు కరెక్ట్ అని ఎంఆర్పీఎస్ మునిపల్లి మండల కన్వీనర్ జంగం విజయ ప్రసాద్ మాదిగ గురువారం అన్నారు. ఈ ప్రైవేట్ పాఠశాల అక్రమ ఫీజులను విలైనంత వరకు అరికట్టాలన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనండి.

**-21వ తేదీ టేక్కె మార్కెట్ యార్డులో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమాలు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**నంద్యాల ప్రతినిధి, జూన్ 19, రిపబ్లిక్ న్యూస్:-**
ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని టేక్కె మార్కెట్ యార్డులో పండుగ వాతావరణంలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం 6-45 గంటల నుంచి 8 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజలు చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర యాప్ లో నమోదైన దాదాపు 8 లక్షల మంది పౌరులు కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపల్ పట్టణాలు, జిల్లా స్థాయిల్లో యోగాంధ్ర వెన్యూలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని పాఠశాలలు, ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ, ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలోని విద్యార్థులు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేలా సంబంధిత విద్యాసంస్థల ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా యోగంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ నెల 21వ తేదీన నంద్యాల పట్టణంలోని టేక్కె మార్కెట్ యార్డులో దాదాపు 5,000 మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జిల్లాను ముందంజలో ఉంచేలా చూడాలన్నారు. అత్యధిక శాతం ప్రజలు భాగస్వామ్యం కావడం ద్వారా మన రాష్ట్రానికి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తదితరులు పాల్గొంటారన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేసి ఒత్తిడిని తగ్గించుకుంటూ, మానసిక ప్రశాంతతను పొందాలన్నారు. జీవితంలో యోగాని భాగం చేసుకోవాలని, నిత్యం యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని బాగుపరచుకోవాలన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు అందరూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వికలాంగులు, వృద్ధుల కోసం జిల్లాలో ప్రత్యేక శిబిరాల ఏర్పాటు.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**నంద్యాల ప్రతినిధి, జూన్ 19, రిపబ్లిక్ న్యూస్:-**
వికలాంగులు మరియు వృద్ధులకు అవసరమైన సహాయాలు, ఉపకరణాలు, సాయపరికరాలు ఉచితంగా అందించేందుకు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాలు నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి చొరవతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎడిట్ పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 26వ తేదీ నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో, 28వ తేదీ నందికొట్కూరు మండల పరిషత్ కార్యాలయంలో, జులై 1వ తేదీ ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 4వ తేదీ ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 8వ తేదీ బనగానపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 11వ తేదీ డోన్ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 15వ తేదీ పాణ్యం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిబిరాలు ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. ఈ శిబిరాల నిర్వహణకు అవసరమైన సాంకేతిక నిపుణులను తక్షణమే నియమించాలని అలీ మీకో ప్రతినిధులకు సూచించామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోడ్డుప్రమాదంలో డీఐపిఆర్ సిబ్బంది బి.నాగరాజు మృతి -కలెక్టర్ సంతాపం

**నంద్యాల ప్రతినిధి, జూన్ 19, రిపబ్లిక్ న్యూస్:-**
మిడుతూరు మండలం రోళ్లపాడు మలుపు వద్ద గురువారం ఉదయం 5-30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయపు ఆఫీస్ సబార్డినేట్ బి. నాగరాజు హఠాన్మరణం చెందారు. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేసారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించాలని డిపిఆర్ఓ, నందికొట్కూరు తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. డిఐపిఆర్ఓ కార్యాలయపు సిబ్బంది కూడా నాగరాజు మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ సంతాపాన్ని తెలిపారు.



బి. నాగరాజు ఫైల్ ఫోటో

# యోగాంధ్ర కార్యక్రమానికి పగడ్బందీ ఏర్పాట్లు చేయండి

**పెండింగ్ ఉన్న యోగా వేదికలు నమోదు కావాలి**

**క్లీన్ మైండ్-క్లీన్ బాడీ స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్రలో కూడా భాగస్వామ్యం కావాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి, జూన్, 19, రిపబ్లిక్ న్యూస్:-**
యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లతో యోగాంధ్ర సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని టేక్కె మార్కెట్ యార్డులో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా పెండింగ్ ఉన్న యోగా వేదికలను సాయంత్రం నాటికి పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. విశాఖపట్నంలో ఏ తరహాలో యోగా ప్రక్రియలు నిర్వహిస్తారో అదే తరహాలో జిల్లా, యోగ వేదికల వద్ద యోగా ప్రక్రియలు నిర్వహించేలా లింక్ ఇవ్వడం జరుగుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దిష్ట యోగ ప్రదేశాలకు ఉ.6:15 గం.లకు ప్రజలు వచ్చేలా చూడాలన్నారు. యోగ సాధన జరిగే చోట తప్పనిసరిగా యోగ సాధన చేసే వారి ఫోటోస్ తీసి అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనేలా వారిని ఆహ్వానించాలన్నారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలలో కూడా విద్యార్థులు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం కూడా 21వ తేదీ శనివారం నాడు క్లీన్ మైండ్ క్లీన్ బాడీ అనే థీమ్ తో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏ ప్రదేశంలో అయితే యోగ కార్యక్రమాలు చేయడానికి ఏర్పాట్లు చేశారో అదే ప్రదేశంలో పరిశుభ్రం చేసి సదరు ఫోటోలను యాప్ లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# అర్హులైన ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు

**-ఏవో పవన్ కుమార్..**



వినతి పత్రం స్వీకరిస్తున్న ఏవో పవన్ కుమార్

**బండి ఆత్మకూరు, జూన్ 20, (రిపబ్లిక్ న్యూస్): -**
కౌలు గుర్తింపు కార్డులతో కౌలు రైతులకు హక్కుతో పాటు ప్రయోజనాలు చేకూరుతాయని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు.గురువారం బండి ఆత్మకూరు మండలం, పెద్ద దేవళాపురం రైతు సేవ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 1000 మంది కౌలు రైతులు ఉన్నారన్నారు. ఇందులో భాగంగా వారికి కౌలుదారుల హక్కు చట్టంపై భూ యజమానులకు అవగాహన కలిగించడంతో కౌలు రైతుకు కౌలు కార్డు పొందేందుకు అవసరమైన పత్రాలను భూ యజమాని ద్వారా పొందవచ్చునన్నారు.అర్హులైన ప్రతి కౌలు రైతు ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకంతో సంబంధిత రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలన్నారు. అక్కడ వ్యవసాయ సిబ్బంది లేదా గ్రామ రెవెన్యూ అధికారిచే కౌలు గుర్తింపు కార్డు పొందవచ్చని సూచించారు.కౌలు గుర్తింపు కార్డుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడి విత్తనాలు, ఎరువులు, పొందడమేకాకుండా, పండిన పంటను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.పంట నష్టం వాటిల్లినప్పుడు నష్టపరిహారం పొందడానికి, పంటల బీమాకు కౌలు రైతులు అర్హులవుతారని మండల వ్యవసాయాధికారి వివరించారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సుహాసిని, గ్రామ సర్పంచ్ పెద్దన్న, రైతులు కృష్ణారెడ్డి, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి, జూన్ 19, రిపబ్లిక్ న్యూస్ :-**
ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేలా జిల్లా అధికారులు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న యోగ ప్రదేశాల రిజిస్ట్రేషన్ లను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి యోగా శిక్షకులను కూడా కేటాయింపు చేయాలన్నారు. అన్ని గ్రామ, మండల, మున్సిపల్, జిల్లా ప్రదేశాల్లో ఉ.6:30గం.లకు అందరూ హాజరై, ఫోటోలు తీసేలా చూడాలన్నారు.యోగ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు సంబంధిత కార్యాలయపు సిబ్బంది అందరూ కూడా యోగ కార్యక్రమంలో పాల్గొవాలన్నారు. యోగా శిక్షణా ఇచ్చిన గురువులకు సర్టిఫికెట్స్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, కళాశాలలోని విద్యార్థులందరూ యోగా కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని డిఈఓ, డివిఈఓ లను కలెక్టర్ ఆదేశించారు. టేక్కే మార్కెట్ యార్డులో 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అవసరమైన చేయాలని నంద్యాల ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్ లను కలెక్టర్ ఆదేశించారు.అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 21వ తేదీన అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ట్రయల్స్ రన్ నిర్వహించి పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అనంతరం వెన్యూ రిజిస్ట్రేషన్స్, పూరైన ట్రైనింగ్స్, ఏర్పాటు చేస్తున్న సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# వెన్నుపోటు బుక్ లెట్ ఆవిష్కరించిన వైసిపి నాయకులు



**అవుకు జూన్ 19 రిపబ్లిక్ న్యూస్** అవుకు మండలం ఉప్పలపాడు గ్రామం నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నాయకులు చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి స్వగృహం నందు బనగానపల్లె నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి ,అవుకు మండల వైఎస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాలు రెడ్డి ,జిల్లా వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్న జూనుంతల భాస్కర్ రెడ్డి,చల్లా గురివి రెడ్డి,కొండమనాయుని పల్లె నారాయణ రెడ్డి, కొండమనాయునిపల్లె నీలకంఠేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు (కర్రె ఎంకిరెడ్డి) తదితరులు పాల్గొని వెన్నుపోటు బుక్ లెట్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాడు కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిఅందుకే రాష్ట్ర ప్రజలకు జగన్ అంటే నమ్మకంనేడు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న ఘనత నేటి కూటమి ప్రభుత్వాన్నిదని అన్నారు.

# సంపూర్ణ అవగాహనతోనే సికిల్ సెల్ నిర్మూలన

**- వ్యాధికి అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు**

**- గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టితో కార్యక్రమాలు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**









**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
సంపూర్ణ అవగాహనతోనే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని నిర్మూలించవచ్చని. జూన్ 19 నుంచి పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కొండపల్లి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో సికిల్ సెల్ వ్యాధి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్-వ్యాధి సమగ్ర సమాచారానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు, మ్యాన్యువల్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2047కు ముందే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్‌లో భాగంగా వ్యాధికి సంబంధించి వివిధ వర్గాల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసర ముందన్నారు. సాధారణంగా ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలు గుండ్రంగా ఉంటే సికిల్ సెల్ వ్యాధిలో ఈ కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయని వివరించారు. ఈ వ్యాధి తల్లిదండ్రుల నుంచి అనువంశికంగా సంక్రమిస్తుందని. ఇది అంటు వ్యాధి కాదని వివరించారు. రక్త పరీక్ష ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చున్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి ఉన్న వ్యక్తి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని. సకాలంలో గుర్తించి సరైన వైద్య సదుపాయాలు అందించడం ద్వారా రోగి జీవన నాణ్యతను పెంచొచ్చని పేర్కొన్నారు. రాబోవు తరాలకు వ్యాధి వ్యాపించకుండా నిరోధించాలంటే సరైన అవగాహన ముఖ్యమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ ఛైర్‌పర్సన్ సీహెచ్ శ్రీనివాస్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీటీడబ్ల్యూవో విజయశాంతి, ప్రోగ్రాం అధికారి డా. మాధవి, వైద్యాధికారులు డా. పద్మావతి, డా. విజయకుమార్, నోడల్ అధికారి డా. నవీనా, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# విన్సెంట్ ఫెర్రర్ కి ఘన నివాళులు

**కరువు నేలకు మహనీయుని సేవ - కరువు సీమలో ఉవ్వెత్తిన వికసించిన శాంతి కెరటం**

**విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన క్రికెట్ పేరెంట్స్**

**అనంతపురం ప్రతినిధి, జూన్ 19 ( రిపబ్లిక్ న్యూస్ )**
క్రికెట్ పేరెంట్స్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి గురువారం అనంతపూర్ స్పోర్ట్స్ విలేజ్ (ఏ ఎస్ వి) పేరెంట్స్ కమిటీ సభ్యులు దాసరి నాగరాజు కనగానపల్లి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**అనంత ప్రజలకు విన్సెంట్ ఫెర్రర్ సేవలు అమోఘం**

ఈ సందర్భంగా ఏ ఎస్ వి సభ్యులు కనగానపల్లి దాసరి నాగరాజు. మాట్లాడుతూ. విన్సెంట్ ఫెర్రర్ జిల్లా పేదలకు అందించిన సేవలు అమోఘమని కొనియాడారు.
వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకున్నా ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. అనంతరం కరువుకు మారుపేరుగా నిలిచిన అనంతపురం జిల్లాలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ఆర్డిటి సంస్థను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలను అనంత ప్రజలకు అందించారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆర్ డి టి సేవా కార్యక్రమాలను 1969 నుంచి జిల్లాలో ప్రారంభించారనీ అయితే కరువు, వెనకబాటు తనం, ఆయనను కదిలించాయన్నారు దీంతో అనంతపురం జిల్లాలో స్థిరపడి సేవా కార్యక్రమాలుచేపట్టారన్నారు అక్కడ నుంచి మొదలైన సేవా ప్రస్థానం జిల్లాలో ఆయన విన్సెంట్ ఫెర్రర్ గా పేరుపొందారన్నారు. జిల్లాలో రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ ( ఆర్ డి టి ) ను స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు .

**క్రీడాభివృద్ధికి తోడ్పాటు**

డాక్టర్ సిగిలిరేవు రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో కీడాభివృద్ధికి తోడ్పాటు చేసిన ఆర్డిటి సంస్థకు కృతజ్ఞతలు తెలియజేసారు. అయితే సామాజికంగా



వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు విద్య, వైద్యం, పేదరిక నిర్మూలన తదితర రంగాలలోనే కాక అనేక ఇతర రంగాలలో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు.
అనంతపురం నగర శివారులో 54 ఎకరాల విస్తీర్ణంలో 2002 సంవత్సరంలో ప్రారంభించిన స్పోర్ట్స్ సెంటర్ టెన్నిస్,ఫుట్ బాల్ , హాకీ, అథ్లెటిక్స్, జూడో, క్రికెట్, టెన్నిస్ క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేస్తోందన్నారు. మహిళా ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తోందన్నారు దళిత గిరిజనులకు వెనుకబడిన తరగతుల దివ్యాంగులకు వేల సంఖ్యలో గృహాలను నిర్మించి ఇచ్చిందనీ,ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా జిల్లా ప్రజల హృదయాల్లో విన్సెంట్ ఫెర్రర్ చిరస్థాయిగా నిలిచారన్నారు. అనంతలో 2009లో ఫాదర్ ఫెర్రర్ అనారోగ్య కారణాలవల్ల కన్నుమూశారన్నారు అయితే ప్రస్తుతం ఆర్డిటి నిర్వహణను ఆయన కుటుంబ సభ్యులు సతీమణి అన్నే ఫెర్రర్, కొడుకు మంచో ఫెర్రర్, కోడలు విశాల ఫెర్రర్ లు నిర్వహిస్తున్నారన్నారు. ఫాదర్ ఫెర్రర్ చూపిన బాటలోనే ఆర్ డి టి సంస్థల సేవలను అందిస్తున్నారని డాక్టర్ సిగిలిరేవు తెలిపారు.



**వేలాది మంది పేదలకు వైద్య సేవలు**

డాక్టర్ జంపు శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ఆర్డిటి ఆసుపత్రుల ద్వారా వేల పేద కుటుంబాలకు వైద్య సేవలు అందించారన్నారు. అందులో భాగంగానేజిల్లాలో కనేకల్, కళ్యాణదుర్గ, బత్తలపల్లి, అనంతపురం ఆర్డిటి ఆసుపత్రులు నిత్యం వేలాదిమంది పేదలకు వైద్య సేవలు ఆర్ డి టి సంస్థ అందిస్తోందన్నారు. మహనీయుని సేవలు జిల్లాలో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కరువు జిల్లాను సిరులు జిల్లాగా మార్చిన ఘనత ఆర్డిటికే దక్కుతుందన్నారు. అనంత కరువు నేలకు ఆ మహనీయుని సేవ , పేదల జీవితాల్లో శిరులు కురిపించిందన్నారు. కరువు సీమలో ఉవ్వెత్తిన వికసించిన శాంతి కెరటమనీ ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడానికి కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ వి సభ్యులు. డా. జంపు శ్రీనివాసులు, డా. సిగిలిరేవు రామాంజనేయులు, చర్మాల ముత్యాలు, సాకే మల్లికార్జున, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో 22న క్రికెటర్ల ర్యాలీ

**సేవ్ ఆర్డీటీ ర్యాలీను విజయవంతం చేయండి**

**జిల్లాలోని క్రికెటర్లు అందరూ ఆర్డీటీకి అండగా నిలబడదాం**

**అనంతపురం జూన్ 19 ( రిపబ్లిక్ న్యూస్ ) :**



నీలం సంజీవరెడ్డి స్టేడియంలో జిల్లా సీనియర్ క్రికెటర్ల సమావేశాన్ని గురువారం ఉదయం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి సీనియర్ క్రికెటర్ మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో సీనియర్ క్రికెటర్లు భీమలింగరెడ్డి, షాబుద్దిన్, సురేష్, రవీంద్రనాథ్ రావు, కమలాకర్ నాయుడు, సీతా రామరావు, చంద్రమోహన్ రెడ్డి, శ్రీధర్, మహేష్, మురళి, విజయరాజు తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ క్రికెటర్లు మాట్లాడుతూ జిల్లాలో ఆర్డీటీ సంస్థ విద్య, వైద్యం, క్రీడరంగాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని ముఖ్యంగా క్రికెట్ కు ఎంతో సహకారాన్ని అందించారని కానీ ఇప్పుడు ఆర్డీటీ సంస్థ ఎఫ్.సి.ఆర్.ఏ ఉచ్చులో బిగుసుకుందని ఈ కష్టకాలంలో జిల్లాలోని క్రికెటర్లు అందరూ కలసి ఆర్డీటీకి అండగా నిలవాలన్నారు. "సేవ్ ఆర్డీటీ" కార్యక్రమానికి మద్దతుగా జిల్లాలోని క్రికెటర్లు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఈ ర్యాలీ టవర్ క్లాక్ నుంచి ప్రారంభమై సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు సాగుతుంది తెలిపారు. టవర్ క్లాక్ నుంచి సాగే ర్యాలీ కలెక్టర్ కార్యాలయం వద్ద ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద ర్యాలీ ముగింపు కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. జూన్ 22 న ఆదివారం నిర్వహించే సేవ్ ఆర్డీటీ ర్యాలీను జిల్లాలోని క్రికెటర్లు అందరూ కలసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఆయిల్ పామ్ సాగు రైతులను సన్మానించిన ఉద్యానవన శాఖ అధికారులు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి,,జూన్ 19( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని కొండాపూర్ , గుల్లకోట, ఎండపల్లి, అంబారిపేట గ్రామాల్లో ఆయిల్ పామ్ (వ్యాన్ క్యాంపెన్ ప్రోగ్రాం) వాహన ప్రచార కార్యక్రమం ("విలేజ్ ఔట్ రీచ్") గ్రామ రైతుల అందుబాటు కార్యక్రమం ద్వారా ఆయిల్ పామ్ సాగు పై ఉద్యాన వన శాఖ అధికారులు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానంతరం ఆయిల్ పామ్ సాగు చేస్తున్న కొండాపూర్ గ్రామానికి చెందిన డి. రాజిరెడ్డి, గుర్రాల లింగా రెడ్డి, గుల్లకోట గ్రామంలోని వనం భీమరాజు, గొల్ల మహేష్, ఎండపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల బంగారయ్య, కుంట మల్లారెడ్డి, సిరిమల్ల రాజేష్, రాజారాంపల్లికి చెందిన మడుప సత్యనారాయణ, అంబారిపేట గ్రామానికి చెందిన తాటికొండ వెంకట్రావ్ లను ఉద్యానవన శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ యోహాన్, అధికారులు రమణ, సంజీవ్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసింది పాదయాత్రే.. పోరాటం కాదు

**ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేసే వరకు ఉద్యమిస్తాం**

**అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ**

**అడుగడుగునా పోలీసుల అడ్డంకులు**

**విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్దకు వెళ్లనీయని వైనం**

**పాదయాత్రను ముగించిన తలారి రంగయ్య**

**అనంతపురం, కళ్యాణదుర్గం, జూన్ 19 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఆర్డీటీ పరిరక్షణ కోసం మాజీ ఎంపీ తలారి రంగయ్య నాయకత్వంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో చేపట్టిన 'సేవ్ ఆర్డీటీ' పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. చివరి రోజు గురువారం మండలంలోని గూబనపల్లి నుంచి పట్టణంలోని ఆర్డీటీ ఆసుపత్రి వరకు పాదయాత్ర జరగాల్సి ఉండగా పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారన్నారు చివరకు ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా కళ్యాణదుర్గంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించేందుకు సైతం పోలీసులు అనుమతించలేదనీ గూబనపల్లి నుంచి కళ్యాణదుర్గం శివారుకు చేరుకోగానే పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి బైపాస్ మీదుగా వెళ్లాలంటూ అడ్డుకున్నారన్నారు. ఈ సందర్భంలో పోలీసులతో వాగ్వాదం జరిగి కాసేపు ఉద్రిక్త పరిస్థితులు దారి తీసాయన్నారు. అనంతరం టీ సర్కిల్ సమీపంలో ప్రజలను ఉద్దేశించి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసీపీ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, వైసీపీ నేతలు ఉమామహేశ్వరనాయుడు, తిప్పేస్వామి ప్రసంగించారు.
పాదయాత్రను చివరి రోజు కూడా అడ్డుకోవడంపై వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఆర్డీటీ సంస్థ దళిత, గిరిజన, దివ్యాంగులు, పేదవర్గాలకు ఐదున్నర దశాబ్దాలుగా సేవలు అందించిందని అలాంటి సంస్థకు కష్టం వస్తే ప్రతి ఒక్కరూ తోడుగా నిలవాలన్నారు. కానీ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాత్రం ఆ దిశగా ఆలోచన చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎంపీ, 14 ఎమ్మెల్యే స్థానాలను గెలిపిస్తే ఆర్డీటీకి వచ్చిన ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు. తలారి రంగయ్య పాదయాత్ర ప్రారంభించాక అధికారాన్ని అడ్డంపెట్టుకుని అనేక అవాంతరాలు సృష్టించారని, కానీ అవేవీ పాదయాత్రను అడ్డకోలేకపోయాయని గుర్తు చేశారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు



పాదయాత్రలో భాగస్వాములై ఆర్డీటీ సంస్థ ప్రాధాన్యతను తెలియజేశారని చెప్పారు. ఆర్డీటీకి ఏడాదిగా ఎఫ్‌సీఆర్‌ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యూవల్ చేయకపోవడంతో సంస్థ మనగడకు ప్రమాదం వస్తోందని.. చివరకు ఇతర దేశాల్లో సేవలు కొనసాగించుకునే ఆలోచనలు ప్రారంభం అయ్యాయన్నారు. ఐదున్నర దశాబ్దాలుగా విద్య, వైద్యపరంగా ఆర్డీటీ సేవలు అమూల్యమని చెప్పారు. కళ్యాణదుర్గం, బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆస్పత్రుల్లో ఎంతో మంది పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ప్రజల హృదయాల్లో ఆర్డీటీ నిలిచిపోయిందన్నారు. ఏడాదిగా ఆర్డీటీ మనుగడకు ముప్పు వచ్చింది. దీని వల్ల మాంచో ఫెర్రర్‌కో.. అన్నే ఫెర్రర్‌కో నష్టం జరగదన్నారు. అంతిమంగా నష్టపోయేది ప్రజలేనని తెలిపారు. ఆర్డీటీ సమస్యను కేంద్రానికి విన్నవించినా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే ప్రజలు స్వచ్ఛందంగా వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారని తెలిపారు. బీజేపీ, టీడీపీ, జనసేనకు ఓటేసి గెలిపించినా ప్రజా ప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారన్నారు. గతంలోనే తలారి రంగయ్య ఆధ్వర్యంలో ఆర్డీటీ కోసం బైక్ ర్యాలీ చేపట్టామని, అయినా కేంద్రంలో కదలిక రాలేదన్నారు. అందుకే ఈనెల 4వ తేదీ నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజాబలంతో పాదయాత్ర కొనసాగిందన్నారు. పాదయాత్ర ప్రారంభం అవగానే పాదయాత్ర ముగిసేలోగా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ వస్తుంది. రంగయ్యకు, కార్యకర్తల కాళ్లకు నొప్పులు వస్తాయి అంటూ ప్రజాప్రతినిధులు వ్యంగ్యంగా మాట్లాడారని గుర్తు చేశారు. 16 రోజులు గడిచినా అతీగతీ లేదన్నారు. పాదయాత్ర ప్రారంభం సమయంలోనే రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని కోరామని, అయినా స్పందించలేదన్నారు. విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా కళ్యాణదుర్గంలోని ఆయన విగ్రహానికి నివాళి అర్పిస్తామని కోరితే పోలీసులు అడ్డుకున్నారని మండిపడ్డారు. శాంతిభద్రతల సమస్య రాకుండా ఊరు బయట బహిరంగ సభ పెట్టుకుంటామని







చెప్పినా అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సమాంతంగా ఆర్డీటీ సంస్థ సేవలు అందించిందని, ఏటా రూ.300 కోట్ల నిధులను ఖర్చు చేస్తోందని తెలిపారు. 55 ఏళ్లుగా ఆర్డీటీతో మనం సేవలు చేయించుకుని ఈ రోజు ఆ సంస్థకు కష్టం వస్తే ఊరుకుందామా? అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా జిల్లానే మాకు కులం పేదవర్గాలే మా మతం. మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మతం రంగు పూసి ఆర్డీటీని మూసివేయిస్తాం అంటే చూస్తూ ఊరుకోం. చంద్రబాబు చెబితే కేంద్రం వినదా? ప్రధాని, హోంమంత్రి పట్టించుకోరా? ఆర్డీటీ సమస్య పరిష్కారానికి సీఎం చంద్రబాబు చొరవచూపాలి. లేనిపక్షంలో వివిధ రూపాల్లో శాంతియుతమార్గంలోనే ముందుకెళ్తాం. ఈ రోజు ముగిసింది పాదయాత్ర మాత్రమే నని మా పోరాటం ఆగదని కేంద్రం మెడలు వంచేలా ఆర్డీటీ కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు.

# దళిత బిడ్డకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాం

**రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెన్న ఓబులేసు**

**అనంతపురం అర్బన్ , జూన్ 19 ( రిపబ్లిక్ న్యూస్ )**



రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లిలో దళిత ఆడబిడ్డకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం కూడలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు.
అభంశుభం తెలియని ఒక దళిత మైనర్ బాలికను 14 మంది కామాందులు దాదాపు 6 నెలల పాటు వీడియో చూపిస్తూ పైశాచికంగా బలాత్కారం చేసి గర్భవతిని చేశారనీ ఈ సమాజం ఎటు పోతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పరిటాల సునీత, హోంమంత్రి అనిత, మంత్రులు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నారా ? ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి బాలిక కుటుంబం బాధ వినిపించడం లేదా ? నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఈ పాలకులకు దళిత బిడ్డ గోష కనిపించలేదా ? అని మండిపడ్డారు. ఈ దారుణ ఘటనపై. మాజీ మంత్రి సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆ అమ్మాయికి న్యాయం జరిగేవరకు అండగా నిలబడతామన్నారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆంజనేయులు, సాకే శివశంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిపి ఓబులేసు, మాజీ సర్పంచ్ సాకే ఆనంద్, వజ్రం గంగరాజు, రైల్వే వెంకటేశులు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెన్న ఓబులేసు, నాగరాజు, విష్ణు నారాయణ, బండారు నాగేష్, బండారు మారుతీ, సాకే అంజి, బ్యాంక్ మల్లేష్, సాకే జయరాం తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో రైతు భరోసా కింద 186. 80 కోట్లు జమ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**



గత మూడు రోజుల నుంచి 2, 05, 156 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా కింద 186. 80 కోట్ల నిధులు జమ చేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. 24 మండలాల్లో పంటలు సాగు చేసుకునే రైతులకు భరోసా నిధులు జమ చేసినట్లు చెప్పారు. మిగతా రైతులకు కూడా త్వరలోనే నిధులు వారి ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు. వర్షాకాలం పంటల కోసం ప్రభుత్వం సహాయం అందిస్తుందని వివరించారు.

# మారేపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తూ.. గుండెపోటుతో టీచర్ మృతి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి జిల్లాకొండాపూర్ మండలం మారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ మధుసూదన్ గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. గుండెనొప్పి రాగానే మధుసూదన్ ను సంగారెడ్డికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు దృవీకరించారు. పాఠశాలలో ఉపాధ్యాయుడు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి

# సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**జూన్ 20 రిపబ్లిక్ న్యూస్**



ఇటీవల కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రావీణ్య జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానిచంద్రాలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పూల మొక్కను అందించారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా జరుగుతున్న కార్యక్రమాల గురించి ఇద్దరు కొద్దిసేపు చర్చించారు.

# కుప్పంలో దళిత భూముల్లో అగ్రకుల పెత్తందారుల భూకబ్జాలు









కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 19

కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దబంగనాథం గ్రామానికి చెందిన మునిరాజు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను సమ్మక్క %ు/8% అమావాసి, పట్టా నంబర్ 15, పట్టా నెంబర్ 14సుధామ %ు /8% చెల్లప్పకు కేటాయించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో తమ స్థలాలని కబ్జాకు గురైందని తెలిసిన వెంటనే అధికారులకు అర్జీలను పెట్టుకుంటే కుదా ప్రయోజనం లేకపోయిందని అన్నారు.నేడు టీడీపీ ప్రభుత్వంలో అదే స్థలంలో అక్రమంగా తమ సొంత భూమిలో గోకులం షెడ్ ను వార్డ్ మెంబర్ జ్యోతి నిర్మించి బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. అధికారులతో విన్నవించుకున్న పట్టించకపోకపోవడంతో చేసేదేమీ లేక తెలుగుదేశం చెందిన మా కుటుంబాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు న్యాయం చేయాలని పక్షాన మాకు ఆత్మహత్య శరణము అయ్యా చంద్రబాబునాయుడు గారు మా దేవుడు కుప్పంలో ఎటువంటి సమస్య ఉన్నా సున్నితంగా న్యాయం చేసే వ్యక్తి మా చంద్రబాబు నాయుడు అంటూ బాధ్యతుడు తెలియజేశారు

# ప్రమాదవశాత్తు బావిలో పడి గొర్ల కాపరి మృతి

### కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు జంగ మహేందర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో గురువారం ఉదయం 10:30 గంటల సమయంలో ప్రమాదవశాత్తు బావిలో పడి గొర్ల కాపరి పెద్ది మల్లయ్య మృతి చెందారు గొర్రెల మంద పెట్టిన చోటికి ఉదయం గొర్రెల కావలికి వెళ్లిన పెద్ది మల్లయ్య పక్కనే వున్న బావి లో ప్రమాదవ శాత్తు జారి పడి అక్కడికక్కడే మృతి చెందారు ఉదయం సమయంలో కావడంతో ఎవరు చూడక పోవడంతో మధ్యాహ్నం తోటి గొర్రెల కాపరులు చూసి వెంటనే పోలీసులకు తెలియజేసారు మృతున్ని వెలికి తీసి పోస్టు మార్టం చేసి బంధువులకు అప్పగించారు మృతునికి ఒక్క కుమారుడు ముగ్గురు కూతుళ్లు కాగా కూతుర్లకు వివాహం చేసాడు కుమారునికి వివాహం కాలేదు ఇతను ఉపాధి కోసం గల్ఫు దేశానికి వెళ్ళాడు ఈ విషయం తెలుసున్న వెంటనే గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల పోరం అధ్యక్షులు జంగ మహేందర్ యాదవ్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు ప్రాథమిక గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం తరుపున రావాల్సిన నష్ట పరిహారం అందేలా చూస్తానని ఆయన అన్నారు నిరుపేదలు కాబట్టి ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబ సభ్యుల ను ఆదుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు ఆయన వెంట గ్రామ గొర్రెల కాపరుల సంక్షేమ అధ్యక్షులు తమ్మనవేణి కుమార్ పంబాల మల్లేష్ పంబాల సురేష్ మృతుని కటుంబ సభ్యులు పాల్గొన్నారు

# నేటి నుంచి శ్రీ ప్రసన్న సల్లాపురెమ్మ మరియు రాళ్ళ గంగమాంబ అమ్మవార్ల వార్షిక మహోత్సవాలు

( రిపబ్లిక్ న్యూస్.)శాంతిపురం.జూన్ 19



శాంతిపురం- అరిముత్తనపల్లి గ్రామాలలో నెలకొనియుండు శ్రీ ప్రసన్న సల్లాపురెమ్మ మరియు శ్రీ ప్రసన్న రాళ్ళ గంగమాంబ అమ్మవార్ల వార్షిక మహోత్సవాలు స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం జేష్ఠ మాసం కృష్ణపక్షం దశమి 20వ తేది శుక్రవారం నుండి 22వ తేదీ ఆదివారం వరకు జరుగునున్నట్లు ధర్మకర్తలు పి.జయరామిరెడ్డి,ఎన్.ఆదినారాయణ నాయుడు తెలిపారు.ఈ ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు శుక్రవారం ఉదయం శ్రీ ప్రసన్న సల్లాపురెమ్మ మరియు రాళ్ళ గంగమాంబ అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు,గణపతి పూజ,ధ్వజారోహణం,అంకురార్పణం,దీక్షాహోమం, పూర్ణాహుతి,మహా మంగళహారతి,మధ్యాహ్నం అన్నదానం,రాత్రి శ్రీ ప్రసన్న రాళ్ళ గంగమాంబ కళ్యాణోత్సవం మరియు అమ్మవార్ల ఊరేగింపు,రెండవ రోజు శనివారం ఉదయం అరిముత్తనపల్లి గ్రామంలో నెలకొనియుండు శ్రీ సల్లాపురెమ్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేకం,మహా మంగళహారతి,తీర్థ ప్రసాద వినియోగం, శాంతిపురం కుప్పం-పలమనేరు జాతీయ రహదారి పక్కన నెలకొనియుండు శ్రీ ప్రసన్న రాళ్ళ గంగమాంబ అమ్మవారికి ప్రత్యేక అభిషేకం,మహా మంగళహారతి,తీర్థ ప్రసాద వినియోగం,రాత్రి వచ్చిగెరిగ,అగ్నిగుండం,నయ్యాండి,వృష్ప పల్లక్కి,బాణవేడుకలు పలక వాయిద్యాలు,మూడవరోజు ఆదివారం ఉదయం ఐదు దేవాలయాలకు పొంగళ్ళు దీపారాధనలు ఉంటాయని అరిముత్తనపల్లి శ్రీ సల్లాపురెమ్మ దేవస్థానం ధర్మకర్త పి.జయరామిరెడ్డి,శాంతిపురం కుప్పం-పలమనేరు జాతీయ రహదారి పక్కన నెలకొనియుండు శ్రీ ప్రసన్న రాళ్ళ గంగమాంబ దేవస్థానం ధర్మకర్త ఎన్.ఆదినారాయణ నాయుడులు తెలిపారు.కావున భక్తాదులందరూ సకాలమున విచ్చేసి అమ్మవారి సేవా కార్యక్రమాల్లో పాల్గొని ధన,ధాన్య,వస్త్ర,వాక్ సహాయములందించి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

# కుప్పంలో బాధితురాలు శిరీష కుటుంబ సభ్యులకు పరామర్శించిన బహుజన్ సమాజ్ పార్టీ కుప్పం నియోజకవర్గ ఇన్ఛార్జి గణేష్

కుప్పం( రిపబ్లిక్ న్యూస్) జూన్ 19



చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో ఇటీవల అప్పు చెల్లించలేదనే నెపంతో శిరీష అనే మహిళను చెట్టుకు కట్టేసి అవమానకరంగా బూతులు తిడుతూ ముఖం మీద ఉమ్మి వేస్తూ దాడి చేసిన సంఘటనపై బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమూరు గుర్రప్ప( రిటైర్డ్ జడ్జ్) గారి ఆదేశాల మేరకు బహుజన సమాజ పార్టీ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ గణేష్ గారితో కలిసి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పి సురేంద్రబాబు, జిల్లా ఇన్చార్జ్ శివాడి గోవిందు, బహుజన నాయకులు ప్రతాప్, కుప్పం నియోజకవర్గ నాయకులు భాష తదితరులు కుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న బాధితురాలు శిరీషను కలిసి పరామర్శించి ఆమెకు మనో ధైర్యాన్ని ఇచ్చి ఆమెకు ఏ సమస్య వచ్చిన బహుజన సమాజ్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ ఎవరైనా పేద వర్గాలు దాడులకు హత్యలకు అత్యాచారాలకు గురి అయినప్పుడే పాలకులు వారికి చేయూత నివ్వడం జరుగుతోందని అలా కాకుండా ప్రతి పేదవాడికి కూలీలకు వ్యవసాయ భూమి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, పారిశ్రామిక వేత్తలుగా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు లేకపోతే అప్పుల బాధలతో ఎంతోమంది పేద వర్గాలకు అవమానాలు ఆత్మహత్యలు తప్పవని ఆవేదన చెందారు.

# గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు కుంటముక్కలలో రాత పరీక్ష

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)



కృష్ణ మరియు ఎన్టీఆర్ జిల్లా లోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు బాలురకు కృష్ణరావు పాలెం, బాలికలకు కుంటముక్కల లో రాత పరీక్ష తేదీ 25.06.2025 నిర్వహించడం జరుగుతుంది. మరియు 5వ తరగతి నందు పరీక్ష రాసిన విద్యార్థులు కు బాలికలకు కుంటముక్కల లో 22.06.2025 మరియు బాలురకు కృష్ణరావు పాలెం నందు 23.06.2025 స్పాట్ అడ్మిషన్ నిర్వహించడం జరుగుతుంది ఇంటర్మీడియట్ నందు పరీక్ష రాసిన విద్యార్థులు కు బాలికలకు కుంటముక్కలలో 26.06.2025 బాలురకు కృష్ణరావు పాలెం నందు 27.06.2025 స్పాట్ అడ్మిషన్ నిర్వహించడం జరుగుతుంది స్పాట్ అడ్మిషన్ ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థిని విద్యార్థులకు మాత్రమే గమనించగలరు. ఈ అవకాశాన్ని సద్వినియోగ%8% చేసుకోగలరు అని జిల్లా సమన్వయ అధికారి ఏ.మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేసారు

# మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

### ఎంఈఓ ప్రభాకర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల స్థాయి నాలుగవ తరగతి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు TGSWRS బాలికల పాఠశాల నంది మేడారం లో ఎంఈఓ ప్రభాకర్ ప్రారంభించారు ఈ పోటీలలో నాలుగో తరగతి ప్రవేశం కోసం మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది ఈ పోటీల్లో రన్నింగ్ జంపింగ్ త్రోయింగ్ హైటు వేటు పోటీలు ఇందులో మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యుగేందర లక్ష్మి పోటీల కన్వీనర్ నక్క శ్రీనివాస్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ టీ .సౌజన్య పి.మమత డి. గౌతమ్ బి. కొమురయ్య టి. కుమార్ ఎస్. నర్మదా భాగ్యలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కాల్వలు, చెరువుల వెంబడి ఆక్రమణల తొలగింపునకు కార్యాచరణ

### - జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)



కాల్వలు, చెరువుల వెంబడి ఆక్రమణలను గుర్తించి, తొలగించేందుకు కార్యాచరణ రూపొందించాల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు.గురువారం జాయింట్ కలెక్టర్, జిల్లా వాచ్డాగ్ కమిటీ కన్వీనర్ ఎస్.ఇలక్కియ కమిటీ సభ్యులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జీఓఎంఎస్ నెం.386 ద్వారా నీటి వనరులు, చెరువుల బెడ్లను ఆక్రమణల నుంచి రక్షించేందుకు జిల్లాస్థాయి వాచ్డాగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీ ప్రతి నీటి వనరు, చెరువు బెడ్ల పరిస్థితిని సమీక్షించి, ప్రభుత్వానికి త్రైమాసిక నివేదిక సమర్పించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని కాల్వలు, చెరువుల వెంబడి ఆక్రమణల ద్వారా ఏర్పాటుచేసుకున్న శాశ్వత/తాత్కాలిక నిర్మాణాలను గుర్తించి, జాబితా రూపొందించాలని ఆదేశించారు. ప్రతినెలా నిర్ణీత సమయంలో కమిటీ సమావేశమై ఆక్రమణలను గుర్తించడంతో పాటు తొలగించేందుకు కార్యాచరణ చేపట్టాల్సిందిగా తాజా సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు. గౌరవ హైకోర్టు ఉత్తర్వు ప్రకారం తీసుకోవాల్సిన చర్యలపైనా కమిటీ చర్చించింది. సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు, ప్రజారోగ్య ఇంజనీర్ డిపార్ట్మెంట్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములుకండి

### - జులై నుంచి ఆర్నెల్లపాటు విస్తృత జన జాగృతి కార్యక్రమాలు నిర్వహిస్తాం
### - స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)



స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేసే అడుగుల్లో భాగంగా మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషిచేస్తోందని. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ ఆకర్ష ఫౌండేషన్, హెల్ప్ కేర్, నవజీవన్ బాల భవన్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు స్వచ్ఛంద సంస్థలు కూడా తోడైతే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే చిన్నారుల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నామని. ఈ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజలను కూడా చైతన్య వంతులను చేసేందుకు ఈగల్ భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ప్రతి విద్యా సంస్థలోనూ ఈగల్ క్లబ్లతో పాటు క్యాంపస్ అంబాసిడర్లను నియమించడం జరుగుతోందన్నారు. జులై నుంచి ఆర్నెల్ల పాటు విస్తృతంగా ర్యాలీలు, వాకథాన్లు, సదస్సులు వంటి వాటిని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) తరహాలో ప్రణాళిక రూపకల్పనకు స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలన్నారు. విస్తృత ప్రచార సామగ్రితో పాటు ప్రత్యేక డాక్యుమెంటరీని కూడా రూపొందించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డా. శంకర్ (ఆకర్ష ఫౌండేషన్)తో పాటు హెల్ప్ కేర్ ఎన్జీవో, నవజీవన్ బాల భవన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 19 (రిపబ్లిక్ న్యూస్)

రెవెన్యూ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీ శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దీనిలో భాగంగా ఉదయం 10 గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం 10:30 గంటలకు కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం, చాయా చిత్ర ప్రదర్శన, విశేష ప్రతిభ కనబరిచిన అధికారులకు సత్కారం వంటి ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమీషనర్ (సీసీఎల్ఏ) జి.జయలక్ష్మి, జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొంటారని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం ఆ ప్రకటనలో తెలిపారు.